జాబ్ మేలాను సద్వినియోగం చేసుకోండి : డా.పి.రోహిణి

విశాలాంధ్ర-రంపచోడవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (పీఎస్ఎస్‌డీసీ), జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, రంపచోడవరం నియోజకవర్గం నందు ఈనెల 31తేదీన 5 కంపెనీలతో జాబ్ మేలా నిర్వహిస్తున్నట్లు డా.పి.రోహిణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, పీఎస్ఎస్‌డీసీ తెలిపారు. ఈ మినీ జాబ్‌మేలాలో పీటీఎం, బ్లింక్ ఇట్ కంపనీలు పాల్గొంటున్నాయి. కావున జిల్లాలోని 18 సం. నుండి 35సం, మధ్య గల పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు, ఆధార్ కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 16,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగపరుచుకోవాలని డా.రోహిణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, పీఎస్ఎస్‌డీసీ తెలిపారు. మరిన్ని వివరములకు www.naipunyam.ap.gov.in లేదా 6304634447, 9398338105 సంప్రదించగలరు.

రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదు

అరకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో చైర్మన్ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

విశాలాంధ్ర-అరకులోయ : రోగులకు సేవలందించే విషయంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు అని అరకు ఎమ్మెల్యే ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, రేగం మత్స్యలింగం హెచ్చరించారు. ఆస్పత్రిలో మంగళవారం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం సూపరింటెంట్ డాక్టర్ రవి, అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఎమ్మెల్యే మత్స్య లింగం మాట్లాడుతూ డాక్టర్స్ నుంచి సహకారం అద్భుతంగా ఉందని మిగిలిన సిబ్బంది నుంచి మాత్రం ఇబ్బందులు ఎదురవుతున్నాయని రోగులు స్వయంగా తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతా ఇక్కడ పనిచేయడానికి ఇష్టపడే వచ్చినప్పుడు అటువంటి పరిస్థితులు ఎందుకు ఎదురవుతున్నాయని ఆయన నిలదీశారు. పని చేయడానికి ఇష్టం లేని వాళ్ళు బహిరంగంగానే ఆ విషయం తెలియజేయవచ్చు అని మీకు కావాల్సిన ప్రాంతానికి తాను కూడా సహకరిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అంతేగాని రోగాలను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఎదురైతే ఉపేక్షించబోమన్నారు. ఆసుపత్రిలో తమకు ఉత్తమమైన సేవలు అందుతాయన్న ధైర్యంతోనే రోగులు ఇక్కడికి వస్తున్నారని వారిని ఆమాదిరిగా ఇక్కడ సిబ్బంది ట్రీట్ చేయకపోవడం నరికాదన్నారు. ఆందోళనతో చావుబతుకుల మధ్య వచ్చే రోగులు పట్ల గౌరవ మర్యాదలతో ప్రవర్తించి నీకేం కాదు మేమున్నామనే రోగులకు భరోసా ఇవ్వవలసిన వైద్యసిబ్బంది నిర్లక్ష్యంగా చిరాకు పడితే వారి పరిస్థితి ఏంటని ఆయన నిలదీశారు. వైద్య సిబ్బంది రోగులకు రోగిగా కాకుండా ప్రేమగా చూడాలని ఆయన సూచించారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలు ఉంటే తనకుగాని సూపరింటెంట్‌గాని తెలియజేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైద్య సిబ్బంది కేవలం వైద్యుల ఆదేశాలను మాత్రమే వైద్య సిబ్బంది పాటించండి అని వ్యక్తిగత నిర్ణయాలతో హాస్పటల్ లోకి వచ్చే రోగులను ఇబ్బంది పెట్టొద్దు అన్నారు. హాస్పిటల్‌కి వచ్చే రోగులకు వైద్యులు వైద్య సిబ్బంది పెద్ద భరోసా అని అటువంటిది మీరే వారి జీవితానికి నిరాశ కల్పించేలా ప్రవర్తిస్తే వారికి దిక్కు ఎవరన్నారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలి అరుకు ఉత్సవం విజయవంతం చేయండి

- 31 ఫిబ్రవరి 1, 2 తేదీలలో చలి ఉత్సవం-2025
- డిగ్రీ కళాశాల మైదానంలో పకడ్బందీ ఏర్పాట్లు
- ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఏర్పాట్లు
- కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-అరకులోయ : అందరూ సమన్వయంతో పనిచేసి అరకు చలి ఉత్సవం 2025ను విజయవంతం చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీలలో చలి అరకు ఉత్సవం నిర్వహిస్తామని చెప్పారు. మంగళవారం స్థానిక ఏపీ టూరిజం హరిత రిసార్ట్స్ గోష్టి సమావేశంలో అన్ని శాఖల అధికారులతో అరుకు ఉత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఏ ఏ శాఖలు ఏ ఏ పనులు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అరుకు చలి ఉత్సవంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రదర్శన స్టాల్స్, సౌండ్ సిస్టం, మారథాన్ ర్యాలీ, వాహనాల పార్కింగ్ ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉత్సవం మూడు రోజులు మెరుగైన పారిశుధ్యం పనులు చేపట్టాలని పంచాయతీ విభాగం అధికారులకు చెప్పారు. అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని చెప్పారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గిరిజన వంటకాలు ఏర్పాటు చేసి విక్రయించాలని సూచించారు. మొబైల్ సిగ్నల్ ఇబ్బందులు లేకుండా వీల్స్ ఆన్ సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. 31 నడిగ్రీ కళాశాల నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు తిరిగి డిగ్రీ కళాశాల వరకు మారతాన్ నిర్వహిస్తారని అదేవిధంగా బోర్ర జంక్షన్ నుండి డిగ్రీ కళాశాల మైదానం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తారని చెప్పారు. హేలీ టూరిజం గోడపత్రికను ఆవిష్కరించారు. అరకు ఉత్సవానికి 7వేల నుండి పదివేల మంది పర్యాటకులు, ప్రజలు సందర్శిస్తారని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్‌గౌడ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈలు కె.వేణుగోపాల్, జి.డేవిడ్ రాజు, డిఆర్డిఏ పిడి వి.మురళి, గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్‌బిఎస్ నందు, జిల్లా ఉద్యానవనాధికారి రమేష్ కుమార్‌రావు, ఐసిడిఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మి, డిపిఆర్‌ఓ పి.గోవిందరాజులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు ఈవెంట్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-సీలేరు : ప్రజలు కుష్టు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే.హిమబిందు అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నగంగవరం గ్రామాన్ని సందర్శించిన వైద్యాధికారి ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో గిరిజనులకు కుష్టు వ్యాధిపై ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చ కుష్టు వ్యాధి కావచ్చని, ఈ వ్యాధిని సకాలంలో గుర్తించడం వల్ల సులభంగా నయం చేసుకోవచ్చునన్నారు. శరీరంలో స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వెంటనే వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. అనంతరం చిన్న గంగవరం ఎగువ వీధిలో జ్వరాలు ఉన్నాయని తెలుసుకున్న వైద్యాధికారి గఅహాలను సందర్శించి జ్వర బాధితులకు చికిత్స అందించారు. జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించి ప్రాథమిక చికిత్స అందించారు. జ్వర బాధితుల్లో మలేరియా నిర్ధారణ కాలేదు. వ్యాధి తీవ్రత అధికంగానున్న ఇద్దరు గిరిజనులను దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగని చికిత్స అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి నాగమణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చిన ఎంపీడీఓ కార్యాలయం

విశాలాంధ్ర-హుకుంపేట : మండల కేంద్రంలోగల ఎంపీడీవో కార్యాలయం మంగళవారం ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చాయి. కార్యాలయంలో కిందస్థాయి అధికారుల నుండి పైస్థాయి అధికారుల వరకు ఏఒక్కరు లేకపోవడంతో సుదూర ప్రాంతాలను నుండి వచ్చిన గిరిజ నులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు ఎవరికి అందించాలో తెలియక సమస్యలు పరిష్కారం కాక నిరుత్సాహ ముఖాలతో వెనుతిరిగావాల్సి వచ్చింది. తన సమస్యలు పరిష్కారం చేసుకుందా మని గంపడు ఆశతో వచ్చిన లబ్ధి దారులకు సమాధానం చెప్పేవారు కూడ లేకపోవడంతో ఎవరికి చెప్పాలో చెప్పేనాధుడు కరు వయ్యారు. ఎంపిడిఓ కార్యాలయం పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే మండల తహసీల్దార్ కార్యాలయం కూడా ఇదే పరిస్థితి దాపురించింది. కార్యాలయంలో ఆర్ఐ, వీఆర్వోలు తప్ప మిగతా సిబ్బంది లేకపోవడం శోచనీయం. ఏసమయంలో అధికారులు అందుబాటులో ఉంటారొ ప్రజలకు తెలియక, చెప్పేవారు లేక వారి పడే అవస్థలు వర్ణతీతం. అయితే అధికారులు తన నచ్చిన సమయానికి వెళ్లి కార్యాలయాలకు ఎప్పుడు, అప్పుడు వస్తూ వెళ్ళిపోతున్నారు. సమస్యలు తీర్చవలసిన అధికారులు సమయపాలన పాటించకుండా కార్యాలయాలు తలుపులు మూసుకొని వెళ్తుంటే, తమ సమస్యల కోసం వచ్చిన ప్రజలకు సమాధానం ఎవరు చెప్తారని విమర్శనాలు వినిపిస్తున్నాయి. మండల కూడలిలో ఉన్నటువంటి కార్యాలయాలు ఎప్పటికప్పుడు తాళాలు వేసి ఉంటే పైస్థాయి అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ప్రశ్నించకపో వడం శోచనీయం. ఇప్పటికైనా అధి కారులు క్రమం తప్ప కుండా ఉండేటట్టు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మాతాశిశు మరణాలపై అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : గిరిజన గ్రామాల్లో మాతాశిశు మరణాల నివారణకు అప్రమ్తంగా ఉండి ఆసుపత్రిలో సుఖ ప్రసవాలు జరిగేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి సూచించారు. మండల కేంద్రంలోని దుంబ్రిగుడ, కిల్లోగుడ పీహెచ్సీలను మంగళవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. మందులు భద్రపరిచే గది, ప్రసవ గదితోపాటు బాలింతల వార్డుతోపాటు శిశుజనన నిరీక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. జనన నిరీక్షణ కేంద్రంలో సందర్శించిన ఆమె గర్భిణులకు అందుతున్న భోజన మెనూపై అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి గిరిజనులకు వైద్య సేవలు అందించాలన్నారు. కిల్లోగుడ పీహెచ్సీలో సందర్శించిన ఆమె గిరిజనులకు అందుతున్న వైద్యం తీరున అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితిలో ఇళ్లల్లో ప్రసవాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని సూచించారు. ఆమె వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ బాషా, వైద్యాధికారులు రాంబాబు, అంభిక, నజిబుల్లా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

2.0 సర్వేకు ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు శిక్షణ

మండలానికి 2889 ప్రధానమంత్రి ఆవాస్ యోజన పక్కా గృహాలు

గృహ నిర్మాణశాఖ ఏ.ఈ. కె.రమణబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలో నాన్ పివిటిజిలకు 2889 ప్రధానమంత్రి ఆవాస్ యోజన పక్కా గృహాలు మంజూరు అయ్యాయని, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి నిర్వహించనున్న సర్వేకు ఇంజనీరింగ్, వెల్ఫే ర్ అసిస్టెంట్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గృహ నిర్మాణ శాఖ ఏఈ కె రమణబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి యూ ఎస్ వి శ్రీనివాసరావు తో కలిసి మండలంలో జరుగనున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పక్కా గృహాలు 2.0 పథకంలో లబ్ధిదారుల ఎంపికకు సర్వేరుగా నమోదు కాబడిన ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో యుఎస్‌వి శ్రీనివాసరావు మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ ద్వారా మంజూరైన గృహాలను గృహ నిర్మాణ శాఖ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజారావు, అన్ని సచివాలయాలకు చెందిన ఇంజనీరింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతులమీదగా టోర్నీ విజేతలకు నగదు బహుమతులు

విశాలాంధ్ర-అడ్డతీగల : అడ్డతీగల మండలం అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జరిగిన అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథులుగా రంపచోడవరం నియోజక వర్గ గౌరవ ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ దంపతులు హాజరయ్యారు.

ఈటోర్నమెంట్లో మొదటి విజేతగా నిలిచిన రఘు కైట్స్ టీం వారికి మొదటి బహుమతిగా ఎమ్మెల్యే గారిది 30 వేల రూపాయలను మరియు ప్రణరవుగా నిలిచిన దినేష్ లెవెన్స్ టీం వారికి 20వేల రూపాయల క్యాష్ ప్రైజ్ మనీని అందించడం జరిగింది. ఈసందర్భంగా గౌరవ ఎమ్మెల్యే సిరిసిరి జై భాస్కర్ మాట్లాడుతూ యువత చదువుకు దూరమౌతూ, చెడు అలవాట్లకు గురికాకుండా ఉండాలని, మద్యానికి, గంజాయికి దూరంగా ఉండాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. అదేవిధంగా యువత మంచి లక్ష్యంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

ఈకార్యక్రమంలో బాలయోగి, వెంకట, పోలీసు అధికారులు, గొల్లపూడి పెద్దిరాజు, జనసేన వీర మహిళ సీతామహాలక్ష్మి, యువతి యువకులు, కూటమి పార్టీల శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈక్రింది మండలాలు **మారేడుమిల్లి, రంపచోడవరం,** ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం.
7989138129, 7386603589

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద గల ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీలో భాగంగా మంగళవారం ఆయన గోదాములను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. గోదాములకు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిష్టరులో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. గోదాముల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశిస్తూ, ఏర్పాట్లపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, తహసీల్దార్ వై.జయ లక్ష్మి పాల్గొన్నారు.

డీజీపీని సత్కరించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం : ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం విజయనగరం విచ్చేసిన రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావును పార్వతీపురం మన్యంజిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి, దుశ్శాలువాతో సత్కరించి, సవర చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేసారు. ఈకార్యక్రమంలో విశాఖపట్టణం డిఐజి గోపినాద్ జెట్టి పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించాలని పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ తహసిల్దార్ అప్పల రాజుకు సూచించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయానికి స్థల సేకరణ చేసి సకాలంలో భూపట్టా, రికార్డులు ఎంపీడీవోకి ఇవ్వాలని, భవన మంజూరుకు పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిధులు మంజూరు చేపిస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం అనేక పరిశ్రమలు మన్యంలో నెలకొల్పుటకు కృషి చేస్తుందని, అందుకు తగ్గ స్థల సేకరణ చేయాలని, మరియు సోలార్ ప్లాంట్ కు మండలంలో 5 ఎకరాలు భూ సేకరణ చేసి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. మండలంలో రి సర్వే చేసిన గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలకు సంబంధించి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన గ్రీవెన్స్ త్వరగా పరిష్కరించి భూ యజమానులకు న్యాయం చేయాలని తెలిపారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మంజూరు కాబడి, జరుగుతున్న గృహాలకు సంబంధించి వారి యొక్క బిల్లులు, గృహ నిర్మాణ పనులు ఏ విధంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ హౌసింగ్ ఏఈ వెంకటేష్‌కు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హార్టికల్చర్ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివాసీ రైతులకు అందిస్తున్న సబ్సిడీ పథకాలు, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీలో ఫారెస్ట్ శాఖ వారు కొండచిపుర్లు కొనుగోలు చేసిన మైదాన ప్రాంతాల వ్యాపారస్తులకు, ఆదివాసీలు వారు పండించుకున్న కొండ చీపుర్లు గిట్టుబాటు ధరకు అమ్మకాలు జరిపి వారు వాహనాల్లో తీసుకెళు తున్న సమయంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వివిధ రకాలుగా వేధింపులకు గురిచేస్తున్నారని అధిక మొత్తంలో నగదు పెనాల్టీ రూపంలో వేసి వేధింపులకు గురి చేస్తున్నారని చిన్నబగ్గ సర్పంచ్ నీలయ్య మరియు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సవర తోట ముఖలింగం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా జిసిసి,వెలుగు సంస్థలు కొండ చీపుర్లు గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయకపోవడం వల్ల తాము నష్టపోతున్నాం అని తెలిపారు. ఈ సమస్యను సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష జరిపి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, ఐసిడిఎస్ పివో రంగలక్ష్మి, వ్యవసాయ శాఖ ఏవో శ్రీదేవి, ఇమరక పవన్, హిమరక ప్రసాద్, మండంగి. విశ్వనాధం, పిఏ ఆర్ ఏఈ కిరణ్, వెలుగు ఏపీయమ్ సుశీల, కూటమి నాయకులు పాల్గున్నారు.

ఈఎంఆర్ఎస్‌ను ఐటిడిఏ పీఓ సందర్శన

విశాలాంధ్ర-పార్వతీపురం/మక్కువ : మక్కువ మండలం అనసభద్రలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ మంగళవారం సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన ఆయన అక్కడ విద్యార్థులు కొరకు వండిన ఆహార పదార్థాలను, నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని, నాణ్యమైన ఆహారంతో పాటు విద్యా ప్రమాణాలు బాగుండేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు.

శ్రీశ్రీశ్రీ శంబర పోలమాంబ అమ్మవారి
జాతరకు పోటెత్తిన భక్తజనం

- ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు
- మంత్రి, కలెక్టర్, ఎస్పీల ఆదేశాలతో అధికారుల నిరంతర పర్యవేక్షణ
- అధికారుల విస్తృత ఏర్పాట్లపై సంతృప్తి చెందిన భక్తజనం
- విజయవంతంగా ముగిసిన సిరిమానోత్సవ సంబరం

విశాలాంధ్ర-పార్వతీపురం/ముక్కువ/సాలూరు : ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, గిరిజన ప్రజల ఆరాధ్య దేవత, ప్రజల కోరికలను తీర్చే కొంగుబంగారం శ్రీశ్రీశ్రీ శంబర పోలమాంబతల్లి జాతరను భక్తులంతా కళ్ళారా చూసి పరవసించే సిరిమానోత్సవ సంబరం మంగళవారం దిగ్విజయంగా ముగిసింది. సిరిమానుపై పూజారి పేకాపూ రామారావు అధిరోహించి భక్తులు పోలమాంబ తల్లికి జేజేలు అంటూ పలుకుతూ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీన్ని చూడటానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, ఛత్తీస్గడ్ తదితర రాష్ట్రాల నుండి పెద్దఎత్తున భక్తులు

తరలివచ్చారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి నారాయణరావు, అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆలయ సంప్రదాయంతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. జాతరలో భాగంగా సోమవారం తోలేల ఉత్సవాన్ని, మంగళవారం సినిమానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశాలు, సూచనలతో సబ్ కలెక్టర్ & ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ దగ్గరుండి పర్యవేక్షించి అందరి అధికారులను సమన్వయం చేసుకొని జాతర ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు. అమ్మవారి పూర్తి ఆశీస్సులు ఎల్లప్పుడూ జిల్లా ప్రజలపై ఉండాలని వారంతా మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి జేజేలు కొడుతూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శంబర జాతరకు సాలూరు, పార్వతీపురం, పాలకొండ, విజయనగరం, ఎస్ కోట, శ్రీకాకుళం-2, డిపోల నుండి 130 బస్సులు నడుపుతున్నట్లు ఆర్టిసి డిపో మేనేజర్ దుర్గా తెలిపారు. బుధవారం వరకు ఈబస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జాతరకు వచ్చే భక్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించకుండా పలుచోట్ల సమాచార కేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాకుండా సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్నానపు గదులు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరాలు ఏర్పాట్లను పరిశీలించిన సబ్‌కలెక్టర్ ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట బందోబస్తు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆలయం వెలుపల,

సిరిమాను తిరిగే ప్రాంతాలలో, పలుచోట్ల పెద్దఎత్తున సిసి రోడ్లు నిర్మించడంతో భక్తులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేసేలా నిరంతరం తగు చర్యలు చేపట్టేలా అధికారులను సబ్ కలెక్టర్ స్వయంగా అన్ని కంట్రోల్ రూమ్లు సందర్శించి సూచనలు జారీ చేస్తూ జాతర సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టారు. భక్తులకు సరిపడా ప్రసాదాలను సిద్ధం చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. గత ఏడాది తరహాలోనే టికెట్ల ధరలు యధావిధిగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక దర్శనానికి వంద రూపాయలు, శీఘ్ర దర్శనానికి 20 రూపాయలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ప్రసాదాలకు సంబంధించి లడ్డు 15 రూపాయలు, పులిహోర పది రూపాయలకు అందజేయడం జరుగుతుందని, అన్నిచోట్ల కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నడూ లేనివిధంగా అన్ని శాఖల అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేయడంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించుకున్నారు. అధికారుల ఏర్పాట్ల పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏర్పాట్లలో వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిఘనేత్రాల నడుమ జాతర సంబరం : డ్రోన్ సాంకేతికతను ఉపయోగించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ శ్రీశంబర పోలమాంబ అమ్మవారి జాతర రెండవ రోజు క్యులైన్ల వద్ద, సిరిమానోత్సవం వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గుడి లోపల, క్యులైన్ల వద్ద, ముఖ్యకూడల్లవద్ద, సిరిమాను తిరిగే ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ఫుటేజులను, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయడంతో అన్ని ఫుటేజులను కమాండ్ కంట్రోల్ నుండి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి పర్యవేక్షించారు. గుడి లోపల, క్యులైన్ల వద్ద, సిరిమాను తిరిగే ప్రదేశాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరియు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా కమాండ్ కంట్రోల్ నుండి పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అప్రమత్తం చేసారు. నిఘా నేత్రాలను ఉపయోగించడం వలన ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, దొంగతనాలు జరగకుండా సిరిమానోత్సవం సక్రమంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలియజేసారు.

విశాలాంధ్ర
పేజి : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
బుధవారం 29, జనవరి 2025

ప్రమాదం సంభవిస్తే అధికారుల భరోసా ఏది..?

సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రమాదం సంభవించినప్పుడు పరామర్శించని అధికారులు ప్రాణం పోయినప్పుడు పరామర్శిస్తారా అని సిఐటీయు అల్లూరి జిల్లా అధ్యక్షులు. బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. లోతుగెడ్డ పంచాయతీ. చెరుకుంపాకలు పాఠశాలలో పని చేస్తూ ప్రమాదవశాత్తు గాయపడిన మధ్యాహ్న భోజన కార్మికురాలు పసుపులేటి లక్ష్మిని మంగళవారం ఆమె ఇంటి వద్దకు వెళ్లి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన వివరాల ప్రకారం గత శుక్రవారం మధ్యాహ్నం పాఠశాల విద్యార్థులకు వంట పనుల నిమిత్తం విధులకు హాజరైన ఆమె కుక్కర్‌లో పప్పు పెట్టి ఉడికించి, మూత తీసి ఉడికిందని చూస్తుండగా కుక్కర్ పేలి వేడిగా ఉన్న పప్పు ఆమె ముఖం, తలపై పడడంతో తీవ్రంగా కాలి గాయాల పాలయింది. ఈ క్రమంలో ఇంటివద్దే ఆమె వైద్యం పొందుతుంది. విషయం తెలిసిన చిన్నయ్య పడాల్ మంగళవారం ఆమె ఇంటికి వెళ్లి జరిగిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కర్ పగిలి కాలిపోయిన లక్ష్మికి మండల విద్యాశాఖ అధికారులు పరామర్శలతోనే సరిపెట్టారని, ప్రాణం పోతే ఇలాగే పరామర్శించేవారా అని నిలదీశారు. కనీసం వైద్యం నిమిత్తం ఆమెకు ఖర్చుల నిమిత్తం ఇచ్చేందుకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈఓల వద్ద కనీసం వేయి రూపాయలు కూడా లేవా అని మండిపడ్డారు. భోజనాలు వండే సమయంలో కూరలు బాగాలేవు అని అడిగే ఉపాధ్యాయులు ప్రమాదం సంభవించినప్పుడు గాయపడిన బాధితురాలికి ఏమి న్యాయం చేశారో సమాధానం చెప్పాలన్నారు. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పని ప్రదేశంలో ఇటువంటి ఘటనలు జరిగినప్పుడు సంబంధిత అధికారులే బాధ్యత తీసుకోవాలన్నారు. కనీసం మండల విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరించిన తీరు బాధాకరమని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మధ్యాహ్న భోజన కార్మికులు తగు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిన సిరిమానోత్సవం

విశాలాంధ్ర-పార్వతీపురం/మక్కువ/సాలూరు : ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి,గిరిజన దేవతగాపేరు గాంచిన శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతరలో జిల్లా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశాలు, సూచనలతో పార్వతీపురం అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్, సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురానల పర్యవేక్షణలో మంగళవారం సిరిమాను ఉత్సవం ప్రశాంతంగా ముగిసింది. నిర్ణీత సమయంలో ఆలయపూజారి జన్నిపేకాపు రామారావు సిరిమానుపై కూర్చోగా జై పోలమాంబ...జైజై పోలమాంబ అంటూ భక్తుల కేరింతల మధ్య నిర్ణీత సమయానికి సిరిమాను ఉత్సవం ప్రారంభం కావడం, నిర్ణీత సమయంలోగా పూర్తి కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, సూచనలతో దిగ్విజయంగా సిరిమాను జాతర ముగిసింది. జిల్లా అదనపు ఎస్పీ, సబ్ డివిజన్ ఏఎస్పీలు ఎప్పటికప్పుడు సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ మోనిటరింగ్ చేశారు. బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించారు.శంబర జాతరలో ఆరు సెక్టార్లుగా విభజన చేసి సుమారు 700 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ప్రతీ పాయింట్‌ను స్వయంగా పర్యవేక్షించారు.సిరిమాను తిరిగే ప్రాంతాలను, ఆలయం పరిసర ప్రాంతాలు, అలాగే క్యు లైన్లు , బారికేడ్స్ ఏర్పాట్లును, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ మోనటరింగ్ తదితర ఏర్పాట్లును పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించారు. ఘటాలును,సిరిమాను, పూజారి తరలింపులో ఎటువంటి ఆలస్యం, ఆటంకాలు లేకుండా పోలీసులు తగు చర్యలు తీసుకున్నామని చెప్పారు. శ్రీశంబర పోలమాంబ అమ్మవారి దర్శనం కోసం ఆలయం వెనుక భాగం నుండి మొదటిసారిగా రాకపోకలను పూర్తిగా నివారించారు. సిరిమాను తిరిగే రూట్ మొత్తంలో ఎటువంటి అవాంచనీయ సంగటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, సిరిమాను జాతరను నిర్ణీత సమయానికి పూర్తి చేయించారు.

14రోప్ పార్టీలు, 42 సీసీ కెమెరాలు పర్యవేక్షణలో సిరిమానోత్సవం జరిగిందని వారు తెలిపారు. కంట్రోల్ రూమ్ ద్వారా, వైర్ లెస్ సెట్లు ద్వారా సకాలంలో సమాచారాన్ని అందించే చర్యలు చేపట్టామని తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకొండ డిఎస్పి రాంబాబు,ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, ఎస్బి సిఐ రంగనాథం, సైబర్ సీఐ శ్రీనివాసరావు, డీసీ ఆర్బీ సిఐ ఎస్ రమేష్,సిఐలు రామకృష్ణ, అప్పలనాయుడు, ధనుంజయ నాయుడు, ఎస్ఐలు వెంకటరమణ, నర్సింహ మూర్తి, కెవి సురేష్,తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా గత మూడేళ్లుగా శంబర పోలమాంబ జాతరను అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్ పర్యవేక్షణలో సిరిమానోత్సవం ప్రశాంతంగా జరగడంగమనార్హం. ఆయనకు పదిరోజుల క్రితం బదిలీ జరిగిన శంబరపోలమాంబతల్లి జాతర దృష్ట్యా జిల్లాఎస్పీ ఆయనను రిలీవ్ చేయలేదు. పార్వతీపురం మన్యం జిల్లాలో అతిపెద్ద జాతరను మూడేళ్లపాటు వరుసగా జిల్లా ఏర్పడిన తర్వాత పర్యవేక్షణ చేయడం ఎంతో ఆనందంగా ఉందని అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్ తెలిపారు. పోలమాంబ తల్లి ఆశీస్సులు జిల్లాప్రజలకు, అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ప్రశాంతతకు మారుపేరు పార్వతీపురం జిల్లాఅని తెలిపారు.

ఫిబ్రవరి 1 నాటికి ఏకలవ్య పనులు పూర్తి... ప్రారంభానికి సిద్ధం

గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు వెల్లడి

విశాలాంధ్ర-కురుపాం : కేంద్ర ప్రభుత్వ నిధులు 12కోట్లతో కురుపాంలో జరుగుతున్న ఏకలవ్య పాఠశాల పనులు ఫిబ్రవరి1 నాటికి పూర్తి చేయడానికి పెండింగ్ పనులు వేగవంతం చేసామని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇప్పటికే పాఠశాల బ్లాక్ రెండు హాల్‌లు, పది తరగతి గదులు, కిచెన్, బాలికల డార్మిటరీ 23 గదులు, బాలురు డార్మిటరీ 23 గదులు, ప్రిన్సిపాల్ క్వార్టర్, సిబ్బంది క్వార్టర్‌ల సౌకర్యవంతమైన నిర్మణాలు పూర్తి చేసామని ప్రస్తుతం డ్రైనేజీ పనులు, విద్యుత్ మీటర్ల బిగించే పని కొనసాగుతోందని గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ ఎఈఈ పి.రమేష్ తెలిపారు.

నూతనంగా మంజూరైన అధనపు తరగతి గదుల నిర్మాణం పెండింగ్: మొదట ఏకలవ్య పాఠశాల నిర్మాణం కోసం మంజూరు చేసిన పన్నెండు కోట్ల రూపాయలు నిర్మాణ పనులు పూర్తి చేసామని, ఇటీవల అధనపు తరగతి గదులు నిర్మాణానికి మంజూరైన నాలుగు కోట్ల రూపాయలతో పనులు ప్రారంభం జరిగినప్పటికీ గుత్తేదారు నెమ్మదిగా పని చేస్తున్న కారణంగా పెండింగ్‌లో ఉందని అన్నారు. అవికూడా స్లాబ్ వేసేందుకు సెంట్రింగ్ పూర్తి అయిందని ఎఈఈ పి.రమేష్ తెలిపారు.

ప్రహరీ గోడకు ప్రతిపాదనలు పంపాం : పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల కోసం 70లక్షల రూపాయలతో ప్రతిపాదనలు తయారుచేసి మంజూరు కోసం పంపటం జరిగిందని నిధులు మంజూరు కాగానే ప్రహరీ నిర్మాణం పూర్తి చేస్తామని ఎఈఈ రమేష్ తెలిపారు.

ప్రారంభించడానికి సర్వం సిద్ధం : కురుపాంలో ఏకలవ్య పాఠశాల తరగతులు ప్రారంభించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలతో భవనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

కిటికీ గ్రిల్స్, ప్రహరీ గోడ నిర్మించాలి : ప్రిన్సిపాల్ యోగేందర్ బహదూర్... భవనాలు నిర్మణాలు పూర్తి చేసినప్పటికీ కిటికీలకి సేఫ్టీ గ్రిల్స్, ప్రహరీ గోడ నిర్మాణం త్వరగా పూర్తి చేస్తే మేలు అని ఏకలవ్య ప్రిన్సిపాల్ యోగేందర్ బహదూర్ తెలిపారు.

తెరుచుకోని గుత్తులపుట్టు సబ్ సెంటర్ మందుల గది

బీపీ షుగర్ వ్యాధిగ్రస్తులు తీవ్ర అవస్థలు అందుబాటులో లేని ఎంఎల్‌హెచ్‌పి

విశాలాంధ్ర-పాడేరు : ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రములో ఎంఎల్‌హెచ్‌పిలు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ చాలామంది ఎం ఎల్ హెచ్ పిలు సబ్ సెంటర్లో ఉండకుండా పట్టణ ప్రాంతాల నుండే రోజు వారి విధులునిర్వహిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ పాడేరు మండలం మినుములూరు పిహెచ్సి గుత్తులపుట్టు సబ్-సెంటరే గత రెండు రోజులనుండీ సబ్ సెంటర్ తిరుచుకోకపోవడంతో బీపీ షుగర్ జ్వరం ఇతరే తర వ్యాధులతో వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజులుగా గబ్బంగి పంచాయతీ గబ్బంగి గ్రామానికి చెందిన 10టీవీ విలేఖరి మత్స్య లింగం(రాజు) వారి అమ్మ సన్యాసమ్మ(65) రెండు రోజులుగా బిపి ఎక్కువగా బాధపడుతుండడంతో హుటా హుటిన ప్రాథమిక చికిత్స నిమిత్తం గుత్తుల పుట్టు సబ్ - సెంటర్ కీ తరలించినప్పటికీ సబ్ సెంటర్లో ఆశలు మాత్రమే ఉన్నారు. మందులు కావాలని ఆశలకు అడగడంతో తాళం లేదని మా ఎంఎల్‌హెచ్‌పి మందుల గది తాళం వేసుకుని వెలిపోయిందని సమాధానం ఇచ్చారు. దీంతో ఏం చేయాలో తెలియని విలేఖరి పక్కనున్న చింతల వీధి సబ్-సెంటర్‌కి తన తల్లిని తరలించి అక్కడ బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు తీసుకొని వచ్చారు. మత్యరాజు (రాజు) విలేకరులతో మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌పి సెలవులో ఉన్నప్పటికి సబ్ సెంటర్ మందుల గది తాళం సంబంధింత సిబ్బందికి ఇవ్వకుండా వెళ్లిపోవడం చాల విడ్డూరంగా ఉందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఇలా ఉంటే ప్రాణాలే పోతాయని ఆయన అన్నారు. నేనే స్వయాన మా అమ్మకు వైద్య సేవలు అందించలని గత రెండు రోజులుగా వచ్చిన సబ్-సెంటర్ తెరిచి ఉన్నప్పటికీ మందుల గది తాళం వేసే ఉందని అన్నారు. నేను సబ్-సెంటర్ నుండే సంబంధిత అధికారులకు ఫోన్లో తెలియపరిచితే తను సెలవులో ఉందని తాళాలు మరొకరికి ఇచ్చి వెళ్ళివుంటారని, సమాధానం ఇచ్చారని ఆయన విలేకరులకు తెలిపారు. అంతేకాకుండా ఎం ఎల్ హెచ్ పి వయసు పైబడిన రోగుల వద్దకు వెళ్లి పరీక్షించాల్సి ఉన్నప్పటికీ ఆ ఇంటి వద్దకు వెళ్లకుండా సబ్ సెంటర్ కె పరిమితమై 60నుండి 70 సంవత్సరాల పైబడిన రోగులు కూడా సబ్ సెంటర్లో తన వద్దకు తీసుకొని వచ్చి చేకప్ చేసుకొని తీసుకొని వెళ్లాలని ఉచిత సలహా ఇస్తుందని అన్నారు. సబ్ సెంటర్‌కి చెకప్‌కి వెళ్లే సమయంలో మార్గ మధ్యలో ఏమైనా జరగరానిది జరిగితే దానికి బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరువృతం కాకుండా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని, అలాగే ఇటువంటి ఎంఎల్‌హెచ్‌పిలపై కఠినమైన తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు

వైకాపా కిటుముల పంచాయితీ యువ నాయకుడు పాపిడి రాజు (పండు)

విశాలాంధ్ర-చింతపల్లి:పాడేరు శాసనసభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజుపై అనుచిత వ్యాఖ్యలు, దిగజారుడు రాజకీయాలు చేయడం తగదని ఆపార్టీ (వైకాపా) అల్లూరి జిల్లా చింతపల్లి మండలం కిటుముల పంచాయతీకి చెందిన యువనాయకుడు వనుము పాపిడి రాజు (పండు) అన్నారు. మంగళం మాట్లాడుతూ పాడేరు శాసనసభ్యులుగా ఉన్న మత్స్యరాస విశ్వేశ్వరరాజు సేవలు మన్య ప్రాంతానికి ఎంతో అవసర మన్నారు. న్యాయవాదిగా ఉన్నప్పుడు కూడా అనేక మంది పేద ప్రజలకు స్వచ్ఛందంగా సేవలందించిన మంచి మనిషి మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా వైకాపాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న వ్యక్తి విశ్వేశ్వర రాజు అన్నారు. 2019లో తనకు టిక్కెట్ దక్కకపోయినప్పటికీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేశారన్నారు. ఆ పనితనాన్ని గుర్తించిన అధినేత ఆయనకు యస్‌టి కమిషన్ సభ్యునిగా నియమించా రన్నారు. 2024 ఎన్నికల్లో పాడేరు శాసన సభ్యునిగా పోటీచేసే అవకాశం కల్పించిం దన్నారు. రాష్ట్రం మొత్తం కూటమి అభ్యర్థులు విజయం సాధించినప్పటికీ, మన్య ప్రాంతంలో ముఖ్యంగా పాడేరు నియోజక వర్గంలో 20వేల ఓట్లు మెజారిటీ విజయం సాధించిన వ్యక్తి విశ్వేశ్వర రాజు అన్నారు. ఆయనకు వస్తున్న ఆదరణను తట్టుకోలేని కొంతమంది కూటమి నాయకులు ఆయనపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, వాటన్నింటినీ తిప్పికట్టేందుకు వైకాపా శ్రేణులు సంసిద్ధంగా ఉన్నారన్నారు. నిరాడంబరమైన వ్యక్తిత్వం కలిగిన ఆయనపై అనుచిత వ్యాఖ్యలతో దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.

అధికారులు విధుల్లో అలసత్వం వహించవద్దు : ఎమ్మెల్యే శిరీష దేవి

విశాలాంధ్ర-గంగవరం : ప్రభుత్వ అధికారులు వివిధ పనులు మీద కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం అందుబాటులో ఉండాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీషదేవి అన్నారు. మంగళవారం ఆమె రంపచోడవరం మండలం, బి. వెలమల కోట సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కార్యాలయం రికార్డులు పరిశీలించగా సంతకాలున్నాయి తప్పా సిబ్బంది పూర్తిస్తాయిలో లేకపోవటంతో అసహనం వ్యక్తం చేశారు. కేవలం ముగ్గురు మాత్రమే అందుబాటులో ఉండటంతో అందుబాటులో ఉన్న కార్యాలయ సిబ్బందితో ప్రజాసంక్షేమ పథకాలు వగైరా పనులు నిమిత్తం కార్యాలయం చుట్టూ ప్రజలను తిప్పవద్దని సూచించారు. కార్యాలయం లో సిబ్బంది అందుబాటులో లేకపోవటం తో ఐటీడీ ఏ పీవో కె. సింహాచలం తో చరవాణిలో మాట్లాడి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు మతం విజయ్ భాస్కర్, ఎన్ డి ఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఆపరేటర్లకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పాలకొండ : జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక ఇంధన శకటాల కార్యాలయ ఆవరణలో మంగళవారం మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ టి వేణుగోపాల్ అసిస్టెంట్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ అప్రమత్తంగా ఆటోలను నడపాలని ఎక్కువమంది ప్రయాణికులను ఎక్కించుకొని అతివేగంగా డ్రైవింగ్ చేయడం నేరమని ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా వారి ప్రాంతాలకు చేర్చే విధంగా డ్రైవింగ్ చేయాలని హెచ్చరించారు సరియైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ప్రతి ఆటో డ్రైవర్‌కు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. నిబంధనలను అతిక్ర మించకూడదని, ఏడ్రైవర్ అయినా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తేకఠినమైన చర్యలు తప్పవని లైసెన్సులు కూడా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు,ఈ కార్యక్రమం జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారులు అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్‌తోపాటు ఇతర వాహనాల ఆపరేటర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిజిపి, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుకు ఘన సత్కారం

విశాలాంధ్ర-పాలకొండ : ఏపీ గవర్నమెంట్ డిజిపి ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకతిరుమలరావుకు మంగళవారం శ్రీకాకుళం లో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సెక్రటరీ భాసూరు కృష్ణమూర్తి,రాష్ట్ర కార్యదర్శి పి నానాజీ ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు శ్రీకాకుళం పర్యటనకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఘన సన్మానం చేశారు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరగా ఆర్టీసీ ఎండి డిజిపి తిరుమల రావు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈయూ నాయకులు త్రినాథ దశరథ లలిత కుమారి శ్రీకాకుళం ఒకటి రెండు డిపోల నాయకులు టెక్కలి సెక్రటరీ ప్రెసిడెంట్ మరియు అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ సర్వేపై సమావేశం

విశాలాంధ్ర-వీరఘట్టం : మండల ప్రజా పరిషత్ కార్యాలయం వీరఘట్టం నందు ఎంఎస్ఎంఈ సర్వేపై ఇంజనీరింగ్ సహాయకులు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీవో బి వెంకటరమణ, ఎంఎస్ఎం ఈ సర్వే కోఆర్డినేటర్ అశోక్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని కె.ఇచ్ఛాపురం గ్రామ పంచాయతీ గంగంపేట పివిడిజి గ్రామంలో పీఎం జన్మన్ పథకం కింద ఇల్లు నిర్మాణాన్ని చేపడుతున్న లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది వేగంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి వెంకటరమణ, హౌసింగ్ ఏఈ వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు వసంత కుమార్, శరత్ బాబు, రాంబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సాంసంగ్ గెలాక్సీ ఎస్-25

విశాలాంధ్ర-పాడేరు : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరహా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో ఆవిష్కరణలు సాధ్యమవుతుందని సామ్‌సంగ్ అత్యుత్తమంగా తయారు చేసిన ఉత్పత్తి గెలాక్సీ ఎస్25అని కంపెనీ ప్రెసిడెంట్, మొబైల్ ఎక్స్‌పీరియన్స్ డివిజన్ హెడ్ టిఎంరోహ్ తెలిపారు. గెలాక్సీ ఎస్25 అనేది కెమెరా మరియు బ్యాటరీ కోసం హార్డ్‌వేర్‌లో సాటిలేని నాయకత్వంతో వస్తున్న అతి సన్నటి మరియు అత్యంత మన్నికైన స్మార్ట్‌ఫోన్ అన్నారు. ఇది గెలాక్సీ లో అత్యుత్తమ పనితీరు కలిగిన కస్టమైజ్డ్ ప్రాసెసర్‌ని కలిగి ఉంది. ఇప్పటికే మా ఎస్ సిరీస్ అత్యుత్తమ కెమెరా అనుభవం కు మరింత కలిపి సుసంపన్నం చేయబడింది. గెలాక్సీ ఏఐ తో, ఏఐ ఆధారిత చిత్ర నాణ్యత మరియు ఇమేజ్ ఎడిటింగ్ సామర్థ్యాలు ఏర్పడతాయి" అని ఆయన తెలిపారు. భారతీయ వినియోగదారులు వినూత్న ఫీచర్లను ఎక్కువగా స్వీకరిస్తున్నారని, భారతదేశంలో ఏఐ ఫీచర్ల వినియోగం ప్రపంచ సగటు కంటే ఎక్కువగా ఉందని రోహ్ చెప్పారు.

కలెక్టర్ ఆదేశాలతో కాఫీ తోటలు ఏరియా సర్వే

విశాలాంధ్ర-పాచిపెంట : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆధ్వర్యంలో కాఫీ బోర్డు ఐటీడీఏ మరియు శాస్త్రవేత్తల బృందం శతాభి మరియు తంగలాం మరియు గరిసిగుడ్డి పంచాయతీలోని గ్రామాలలో కాఫీ పంట విస్తరణ కోసం సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా శతాభి గ్రామంలో రైతుల సమావేశం ఏర్పాటు చేసి కాఫీ పంటకు కావలసిన అనుకూల పరిస్థితులు గురించి కాఫీ బోర్డు లైసెన్ ఆఫీసర్ ఎస్ రమేష్ వివరించారు ఏప్రిల్ నుండి వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలలో కాఫీ బాగా పండుతుందని బాగా పండాలంటే నీడ అవసరమని దానికోసం మామిడి పనస వంటి ఆకు రాల్చని మొక్కలను పెంచుకోవాలని సూచించారు. ఆర్‌సిఆర్ఎస్ శాస్త్రవేత్త డి.సునీల్‌బాబు మాట్లాడుతూ తంగలాంలో రైతులు కొద్ది జాగ్రత్తలు తీసుకుంటే నాణ్యమైన కాఫీ పంట వస్తుందని కాఫీతోపాటుగా మిరియాలు వంటి అంతర పంటలు వేసుకుంటే ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందని తెలిపారు జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి శ్యామల మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో కాఫీ పంట విస్తీర్ణం పెంచడం కోసం సంయుక్త సర్వే నిర్వహించడం జరిగిందని ఈ రిపోర్టు కలెక్టర్ కు పంపించిన పిదప విస్తీర్ణం, దిగుబడి పెంపుదలకు శిక్షణ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు తమకు త్వరగా పెరిగే సిల్వర్ ఓక్ చెట్లు కావాలని అలాగే కాఫీ గింజలు వేరు చేసే యంత్రాలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృషి గ్రోసరీ %జూ% కేంద్రం రాస్త కుంటాబాయ్ శాస్త్రవేత్త శ్రీనివాసరాజు ఐటీడీఏ పీఏఓ శ్రీనివాసరావు ఉద్యాన శాఖ అధికారి ఝాన్సీ వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయ ఎల్1 సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినిల విద్యాభివృద్ధిపై దృష్టి సారించండి

సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ కో-ఆర్డినేటర్ స్వామినాయుడు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచేలా దృష్టి సారించాలని సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ కో-ఆర్డినేటర్ స్వామినాయుడు అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యాప్రగతిపై ఆడిగి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడ్లారు. 100రోజుల ప్రణాళిక పక్కగా అమలయ్యేలా సిబ్బంది దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని ఆయన ఆదేశించారు. అనంతరం భోజన మెనూను పరిశీలించిన ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. గుంటసీమ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని తడ్డా గ్రామంలోని ఎన్ఐఆర్ఎస్టీసీ కేంద్రంలో సందర్శించిన ఆయన చిన్నారులకు అందుతున్న చదువులపై అడిగి తెలుసుకున్నారు. తడ్డా గ్రామానికి శాశ్వత పాఠశాల మంజూరుకు ప్రభుత్వానికి నివేదికను అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ నాగేంద్ర, ఏఎల్ఎస్వ్వి కూర్మరావు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించడం అన్యాయం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : మున్సిపాలిటీలోగల కొత్తవలస పురపాలక ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వాహకులుగా గత మూడు సంవత్సరాల నుండి కొనసాగుతున్న కార్మికులను అక్రమంగా తొలగించి వారికి అనుకూలమైన వారిని నియమించడం అన్యాయమని మధ్యాహ్న భోజనం నిర్వాహకుల సంఘం (సిఐటియు అనుబంధం) నాయకులు వి.ఇందిరా, గొర్లి వెంకటరమణ అన్నారు. మంగళవారం పార్వతిపురం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారికి నిర్వాహకులతో కలిసి సిఐటియు నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నియమించిన కార్మికుల కార్మికుల పట్ల నేటి ప్రభుత్వ రాజకీయ నాయకులు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని వాపోయారు. ఎటువంటి కారణం లేకుండా కార్మికులను తొలగించాలని ప్రజా ప్రతినిధులతో సహా జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా మొండిగా వ్యవహరించడం అన్యాయమన్నారు. విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు కూడా పాత వాళ్ళనే కొనసాగించాలని గత తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో నిర్ణయించుకున్నట్లు తెలిపారని అయినప్పటికీ అవార్డుతో సంబంధంలేని రాజకీయ నాయకులు, పై ప్రజా ప్రతినిధులు కలుగజేసుకొని మేము నిర్ణయించిన వాళ్ళనే వంటవాలుగా నియమించాలని, వాళ్లకు మాత్రమే వంట సామగ్రిలు అందివ్వాలని ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడికి గురి చేయడం సరైనదికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాటశాల మధ్యాహ్న భోజన కార్మికులు కొండేటి రాధ, రెడ్డి హేమ, అగ్గాల స్వాతి, బొండపల్లి ముత్యాలమ్మ, ఐల్ల జ్యోతి మరియు ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లి.గంగునాయుడు, సిఐటీయు నాయకులు దావాలా రమణారావు, కొల్లి సాంబమూర్తి, బంకురు సూరిబాబు, పి.రాజశేఖర్ సంపూర్ణ మద్దతు తెలిపారు.

ఆరో రోజు ఏకలవ్య భూధాతల ఆందోళన ప్రజా సంఘ నాయకులు మద్దతు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న ఏకలవ్య పాఠశాల గిరిజన భూ దాతలకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ భూదాతలు ఆరు రోజులు పాటుగా పాఠశాల ప్రాంగణంలో నిరసన దీక్షలు ఆందోళనలు చేపడుతున్నారు. మంగళవారం ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సిపిఎం పార్టీ నాయకులు భూదాతలు చేపడుతున్న నిరసన దీక్షలో పాల్గొని మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్న యోచనతో పట్టా భూములను ఇస్తే ఎటువంటి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి అవలంబించడం సరికాదు అన్నారు. తక్షణమే ఏకలవ్య పాఠశాల భూదాతలకు ఉద్యోగం ఉపాధి అవకాశం కల్పించాలని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. భూదాతలకు న్యాయం చేయాలి... న్యాయం చేయాలి... అంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ .బి. పోతురాజు, టి సూర్యనారాయణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి, పి సురేష్ కుమార్ మాజీ సర్పంచ్ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు, వైసీపీ సీనియర్ నాయకులు రామదాసు, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కే పరశురాం బాధితులు తదితరులు పాల్గొన్నారు.

అరకు సంత బయలులో బినామీ అక్రమ నిర్మాణాలు

చోద్యం చూస్తున్న రెవిన్యూ శాఖ అధికారులు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని అరకు సంతభయాలు నేరేడువలస గ్రామంలో బినామీ పేర్లతో గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, అరికట్టాల్సిన రెవిన్యూ శాఖ అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారని గిరిజన సంఘం మండల కార్యదర్శి టి.సూర్యనారాయణ అధ్యక్షులు పి.సత్యనారాయణలు మంగళవారం స్థానిక పాత్రికేయులకు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకటి బై 70 చట్టాని తుంగలో తొక్కి అరకు గ్రామపంచాయతీ నేరేడు వలస చివర్లో ఓ గిరిజనేతరుడు బినామీ పేరుతో దర్జాగా శాశ్వత నిర్మాణం చేపడుతున్నారని వారు ఆరోపించారు. ప్రధాన రహదారిలోనే అక్రమ నిర్మాణం జరుగుతున్న పంచాయతీ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వారు చెప్పారు. గిరిజనేతరులకు బినామీ పేర్లతో అక్రమ నిర్మాణాలకు ఎలా అనుమతులు పంచాయతీ రెవిన్యూ అధికారులు ఇస్తున్నారో అన్నది ముడుపులకు తలుగుతున్నారన్న అనుమానాలు రక్తమవుతున్నాయని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఒకటి బై 70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజన నేతరులు నిర్మాణాలు చేస్తున్న అడ్డుకట్ట వెలసిన అధికారులు చోద్యం చూడ్డం సరికాదని, గిరిజన చట్టాలు హక్కులను కాలరస్తున్న సంబంధిత అధికారులపై ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆ ప్రకటనలు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాంగి.దుంబు, పా 0గి.మత్తు తదితరులు ఉన్నారు.

పరిమితికి మించి ప్రయాణాలపై అవగాహన కల్పిస్తున్నాం

జిల్లా రవాణా శాఖాధికారి టి.దుర్గాప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పరిమితికి మించి జీపు, ఇతర వాహనాల్లో ప్రయాణించడం వలన కలిగే రహదారి ప్రమాదాలపై సాలూరు ఇంధన శకట తనిఖీదారు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా రవాణా శాఖాధికారి టి.దుర్గా ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.కోటియా పరిధిలోని ప్రజలు జీపుల పైభాగంలో కూర్చొని, వెనుక నిల్చొని ప్రయాణించడం వలన కలిగే నష్టాలపై తెలియజేస్తునట్లు చెప్పారు. అలాగే జీపు యజమానులు, డ్రైవర్లకు పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణించడం వలన కలిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తున్నట్లు చెప్పారు. కోటియా పరిధిలో ఆర్.టి.సి.బస్ సౌకర్యం లేనందున, నంద గ్రామం వరకు ఉదయం, సాయంత్రం ఒక్క బస్సే ఉన్నందున జీపుల పై భాగంలో కూర్చొని, వెనుక నిల్చొని వేలాడుతూ రావాల్సిన పరిస్థితి వస్తుందని గ్రామస్తులు తెలిపారన్నారు. ఆర్.టి.సి మరిన్ని బస్సులను ఏర్పాటుచేస్తే బాగుంటుందని కోటియా గ్రామ పరిధి ప్రజలు కోరుతున్నట్లు ఆయన వివరించారు.

బహుళ అంతస్తులున్న ప్రాంతాల్లో దశలవారీ సౌకర్యాలు

మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పురపాలక సంఘ పరిధిలో బహుళ అంతస్తులున్న ప్రాంతాల్లో దశలవారీగా సౌకర్యాలు కల్పించనున్నట్లు కమిషనర్ జి.శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. స్థానిక ఎస్.యన్.యమ్. నగర్‌లోని రహదారికి టెండర్లు పిలిచామని, ఆ పనులు త్వరితగతిన చేపడతామన్నారు.అలాగే ఉద్యానవనాలు అభివృద్ధి కొరకు అంచనాలు తయారుచేసి సదరు పనులను చేపట్టగలమని, మిగిలిన అభివృద్ధి పనులను (కాలువలు, రోడ్లు) గుర్తించి టెండరు ప్రక్రియ ద్వారా పనులను చేపడతామని తెలిపారు. తాగునీటి సరఫరా జరగని ప్రాంతాల్లో వాటరు ట్యాంకులు ద్వారా మంచినీటిని సరఫరా చేస్తున్నట్లు వివరించారు.

ఉచిత వైద్యశిబిరంతోపాటు ఆర్టీసీ పాయింట్ ఏర్పాటు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని చినభోగిలి గ్రామంలో శంబర పోలమాంబ తల్లి జాతర సందర్భంగా ఉచిత వైద్య సేవలు, ఆర్టీసీ సేవలు ఏర్పాటు చేశారు.సీతానగరం వైద్యులు ఉషారాణి పావని ఆదేశాలమేరకు వైద్య సిబ్బంది దగ్గరుండి సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నవీన్, విజయకుమారి, పద్మ, కుమారి పాల్గొన్నారు. పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ ఆదేశాలు మేరకు రెండు యూనియన్ల సిబ్బంది నర్సింగరావు, బోగీసు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగదీశ్వరరావు పాల్గొని ఆర్టీసీ సమాచారం అందజేశారు.

ఎస్సీ, ఎస్టీ, టిఎఫ్ ఏపీ రాష్ట్ర సంఘ డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-వీరఘట్టం : పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ఎస్సీ ఎస్టీ టిఎఫ్ ఏపీ రాష్ట్ర సంఘ డైరీ మరియు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ 117 జీవో రద్దు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని రానున్న ఉపాధ్యాయులు బదిలీల్లో జీరో సర్వీసును పరిగణలోకి తీసుకోవాలని, హైస్కూల్ ప్లస్ ఇంటర్మీడియట్ అందుబాటులో ఉంచాలన్న ఉపాధ్యాయుల విజ్ఞప్తిని ఉద్యోగ ఉపాధ్యాయులకు సర్వీస్ పరమైన ఆర్థిక లావాదేవులను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి చర్చిస్తానని, వీరఘట్టం రోడ్‌లో వైడ్నింగ్ కారణంగా తొలగించబడిన అంబేద్కర్ విగ్రహాన్ని సముచిత రీతిలో నెలకొల్పటానికి ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కలిసిన ఎస్సీ, ఎస్టీ, టీఎఫ్ ప్రతినిధి బృందం మన్యం జిల్లా అధ్యక్షులు అన్నువెంకట్రావు గౌరవ అధ్యక్షులు దూసి శ్రీబాబు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంపోలు సూర్యనారాయణ అన్నుప్రసాద్ గూనాన దుర్గాప్రసాద్‌కు తెలియజేశారు అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి శరణ్యమని, జ్యోతిరావు పూలే కొమరం సేవలను కొనియాడారు తర్వాత ఎస్సీ, ఎస్టీ, టీఎఫ్ సంఘ నాయకులు అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించి సాలువతో ఘనంగా సత్కరించారు.

అవార్డ్సుతో బాధ్యత పెరిగింది

విశాలాంధ్ర-పాలకొండ : ప్రభుత్వం ద్వారా రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా పురస్కారం రావడం మరింత బాధ్యత పెరిగిందని పాలకొండ తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్లా పనిచేస్తున్న ఎస్‌విజెజి మహేశ్వరరావు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగులకు పురస్కారాలు ప్రశంసపత్రాలు రావడం సహజమని ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మేము ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ అవార్డు రావడంతో ఉన్నతస్థాయి అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

అరుణ్ ఐస్ క్రీమ్స్ గోవిందపూర్ ఫెసిలిటిలో కొత్త ఉత్పత్తి

విశాలాంధ్ర-పాడేరు : హాట్సన్ అగ్రో ప్రొడక్ట్ లిమిటెడ్ ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అయిన అరుణ్ ఐస్ క్రీమ్స్, గోవిందపూర్ ఫెసిలిటిలో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది. పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. 2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది మరియు ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అధునాతన పరికరాలను కలిగి ఉంది. ఇవి విభిన్న రకాల ఐస్ క్రీమ్ ఉత్పత్తులను అధిక సామర్థ్యం, ఖచ్చితత్వం మరియు నాణ్యతతో ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఈ మైలురాయిని పురస్కరించుకుని, 2025 జనవరి 27న గోవిందపూర్ ఫెసిలిటిలో అరుణ్ ఐస్ క్రీమ్స్ "కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం" ను నిర్వహించింది.

ఎఫ్-3 పరీక్షల నిర్వహణను పరిశీలించిన ఏజెన్సీ డీఈవో

విశాలాంధ్ర-గంగవరం : మండలంలోని అన్ని పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ 3 పరీక్షల నిర్వహణ మంగళవారం ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు పరిశీలించారు .స్థానిక ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పరీక్షల తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రంపచోడవరం చింతూరు డివిజన్లోని అన్ని పాఠశాలలో ఎఫ్-3 పరీక్షలు ప్రశాంత వాతావరణం లో జరుగుతున్నా యన్నారు. అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీలు నిర్వహించారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ 2 మల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

మన్యంలో ఆగని నల్లారాయి అక్రమ క్వారీలు

- అమాయక గిరిజనులను నిండా ముంచుతున్న మైనింగ్ మాఫియా
- అనుమతికి మించి తవ్వకాలు- నోరు మెతపని మైనింగ్ అధికారులు
- క్వారీ పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలకు భయభ్రాంతులను గురి చేస్తున్న క్వారీ యజమాన్యులు

విశాలాంధ్ర-పాడేరు : ప్రకృతి అందాలకు నిలయమైనటువంటి అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటు చూసినా కనుచూపు మేరకు పచ్చని అడవులతో దర్శనమిస్తూ పర్యటకులకు ఆహ్లాదపరిచే వాతావరణం ఒకప్పుడు కనిపించేది కానీ ఇప్పుడు ఏజెన్సీ ప్రాంతం మొత్తం మైనింగ్ మాఫియా కన్ను పడి వారి లాభర్జన కోసం కొండల్ని పిండి చేసి ప్రకృతిని మొత్తం సర్వనాశనం చేస్తున్న పరిస్థితి నేడు నెలకొంది. కొంతమంది అధికారులుప్రజా ప్రతినిధులు మైనింగ్ మాఫియాతో చేతులు కలిపి అమాయకపు గిరిజనులకుమాయ మాటలు చెప్పి జీవితాలను వారి సంపదనను నాశనం చేస్తున్నారు. నివాస ప్రాంతాలకు దగ్గరలో మాత్రమే రెవెన్యూ భూములు ఉండడం మిగిలిన ప్రాంతమంతా అటవీ శాఖ పరిధిలో ఉండటం వలన అమాయక గిరిజనులను మోసం చేసి క్వారీ అనుమతులను తీసుకొని అనుమతులకు మించి గ్రామాలకు దగ్గరలో బ్లాస్టింగ్లు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మితిమీరిన బ్లాస్టింగ్ల వలన ప్రజల పంట పొలాలు,తోటల్లోకి పెద్ద పెద్ద బండ రాళు పడి పంటలు సర్వనాశనం అవ్వడమే కాకుండా బ్లాస్టింగ్ వలన వస్తున్న దుమ్ము ధూళి వల్లనా చుట్టుపక్క ప్రాంతాల పంట పొలాల దిగుబడి తగ్గడంతో పాటు దాని నుండి వచ్చిన దుమ్ము ధూళి ప్రజలు పీల్చి అనేక రకాలైనటువంటి ఆరోగ్య సమస్యలు పాలవుతూ ఆస్పత్రులు చేరుతున్న సంఘటనలు అనేకం. భారీ బ్లాస్టింగ్ వలన భూమంతా కన్పించి చుట్టుపక్క ప్రాంతాల గృహాలు పగలు రావడమే కాకుండా ఆ అదురికి ఇళ్లల్లో సామాన్లు మనుషులపై పడి వారికి దెబ్బలు తగిలే పరిస్థితులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరుకు అతి సమీపంలో ఉన్నటువంటి దేవరపల్లి నల్లరాయి క్వారీలో అనుమతులకు

మించి బ్లాస్టింగ్ లు చేయడం వలన కురిడమెట్ట, కొత్తబు, దేవరపల్లి, నేరోడివలస, పనసపల్లి గ్రామస్తులుపంట పొలాలు, ఆస్తులు ధ్వంసం అవుతున్నాయని పసి పిల్లలు, గర్భిణీలు ప్రాణాలు పోయాయని, నల్లరాయి క్వారీ తవ్వకాలు నిలుపుదల చేయాలని కొత్తాబు, కురిడే మెట్ట గ్రామస్తులు క్వారీ వద్ద ఆందోళన చేసి క్వారీ రహదారిని రాళ్ల కర్రలతో మూసివేశారు. దీంతో ఏం చేయాలో తెలియని దేవరపల్లి నల్ల రాయి తవ్వకాలు జరుపుతున్న యజమాన్యం రాష్ట్రస్థాయి ప్రజాప్రతినిధులతో మంతనాలు జరిపి కింద స్థాయి అధికారులకు ఒత్తిడి తీసుకొచ్చి పోలీస్ అధికారులతో కురిడే మెట్ట, కొత్తబు గ్రామ ప్రజలను ఒక్కొక్కరిని పోలీస్ స్టేషన్‌కి పిలిచి ప్రశ్నించడం మొదలు పెట్టారని ఆయా గ్రామ ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రెండు గ్రామ ప్రజలు కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కి వచ్చి వారి సమస్యను విన్నవించుకున్నారు. క్వారీ యజమాన్యం మాత్రం ఎలాగైనా క్వారీ తవ్వకాలు జరుపుతామని మా దగ్గర అన్ని అనుమతులు ఉన్నాయని వారు ముక్తకంఠంతో చెప్తున్నారు. దీంతో గ్రామ సమీపంలో ఆందోళన చేపట్టారు. క్వారీ తవ్వకాలు జరిపితే మాప్రాణాలు ప్రాణంగా పెట్టి అడ్డుకుంటాం క్వారీ నిలుపుదల చేసేవరకు మా ఉద్యమం ఆగదు క్వారీ తవ్వకాలు జరిపితే క్వారీ వద్దనే ఆందోళన చేస్తాం వాహనాలు సైతం అడ్డుకుంటామంటూ హెచ్చరిస్తున్నారు. దేవరపల్లి నల్లరాయి క్వారీ యజమాన్యం తవ్వకాలు జరుపునా లేక ప్రజా ఉద్యమం వల్ల ఆగునో వేచి చూడాల్సిందే మరి.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో మార్చి 1వనుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను, ఫిబ్రవరి నెలలో ప్రారంభం కానున్న ప్రాక్టికల్ పరీక్ష లను పకడ్బందీగా నిర్వ హించాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత సంబంధిత అధికారు లను కోరారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై డీఆర్ఓ అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఇంటర్మీడియట్ విద్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాలల్లో పరీక్షలు జరగనున్నాయని, 5,126 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ప్రతీకేంద్రంవద్ద పటిష్ట బందోబస్తుతో పాటు 144 సెక్షన్ అమలుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకుని, తిరిగి వారిప్రాంతాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడపాలని, ప్రతీ కేంద్రం వద్ద ఏఎన్ఎంలను, మందులతో ప్రథమ చికిత్స శిబిరాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. తాగునీరు, పారిశుద్ధ్యం ఏర్పాట్లను ప్రతి రోజూ పర్యవేక్షించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు.

పరీక్షలు ప్రారంభం నుంచి ముగిసే వరకు కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం ఉండరాదని ఏపీఈపి డిసిఎల్ అధికారులను ఆదేశించారు. అధికారులకు అప్పగించిన విధులను అందరూ బాధ్యతతో నిర్వహించి, పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి డి.మంజులవీణ మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుంచి జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయని చెప్పారు..ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటుచేశామని, జిల్లాలో ఎటువంటి సమస్యాత్మక కేంద్రాలు లేవన్నారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణపై ఇంటర్మీడియట్ బోర్డ్ కూడా ఆదేశాలు జారీచేసిందన్నారు. ఈసమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం మేనేజర్ డా.టి.జగన్మోహన రావు, మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాసరాజు, పరీక్షల ప్రత్యేక అధికారి వై.నాగేశ్వరరావు,సవరపు రమణ, వి.హరగోపాల్, పి.శంకరరావు, బి.రాజేష్, జిల్లా రవాణా అధికారి శశి కుమార్, విద్య, పంచాయతీ, ఏపీఈపిడిసిఎల్, ఆర్టీసీ, తపాలా శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

76 సంవత్సరాల తర్వాత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఎగిరిన జాతీయ జెండా

డిఐజి సూరజ్‌పాల్ వర్మ

విశాలాంధ్ర-చింతూరు : చత్తీస్గఢ్ రాష్ట్రంలోని మారుమూల ప్రభావిత ప్రాంతాల్లో రిపబ్లిక్ డే సందర్భంగా మూడు రంగుల జెండాను 76 సంవత్సరాల తర్వాత ఎగురవేసినట్లు సిఆర్పిఎఫ్ కుంట డిఐజి సూరజ్ పాల్ వర్మ తెలిపారు. ఓపిఎస్ రేంజ్ కొంటా, 76వ గణతంత్ర దినోత్సవం జరుపుకుందని అంతర్గత భద్రతను పరిరక్షించడంలో అగ్రగామిగా, నాయకత్వం వహిస్తున్న సిఆర్పిఎఫ్ 76వ గణతంత్ర దినోత్సవాన్ని 26 జనవరి-2025న దేశమంతటా జరుపుకుందని . దీనిలో భాగంగా మావోయిస్టుల ముప్పుతో పోరాడేందుకు ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో కొంటా, మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మోహరించిన సిఆర్పిఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా, కుంట రేంజ్ డిఐజి (ఆప్స్) సూరజ్ పాల్ వర్మ, కొంటలో జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో సిఆర్‌పిఎఫ్ సీనియర్ అధికారులు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సివిల్ పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ చారిత్రాత్మక సంఘటన దేశం సార్వభౌమాధికారం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవించేలా పరివర్తనకు ప్రతీకగా, సూరజ్ పాల్ వర్మ డిఐజిపి ప్రసంగిస్తూ నక్సల్స్ బారి నుండి స్థానికులను విముక్తి చేయడానికి, మావోయిస్టుల కోటలో మౌలిక సదుపాయాలను నిర్మించడంలో పోలీసు బలగాలు ప్రత్యేకించి సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ అందించిన కృషి అపారమైన త్యాగాన్ని గుర్తు చేసారు . నక్సల్స్ హింసను విడనాడి ప్రధాన స్రవంతిలో చేరాలని, గిరిజన ప్రాంతంలో అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. కేంద్ర హోంమంత్రి దార్శనికత ప్రకారం మార్చి -2026 చివరి నాటికి సుక్మా జిల్లాతో పాటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మావోయిస్టుల నిర్మూలనకు మరింతగా కృషి చేయాలని సిఆర్పిఎఫ్, పోలీసు సిబ్బందిని కూడా ఆయన ప్రోత్సహించారు. డిఐజి సూరజ్ పాల్ వర్మ, కుంట లోని పాఠశాల విద్యార్థులకు, అనాథ శరణాలయాలకు మిఠాయిలు, అవసరమైన వస్తువులను పంపిణీ చేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రాంతంలో టూరిజం కాదు... ట్రైబలిజం ముఖ్యం

ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో టూరిజం కాదు... ట్రైబలిజం (ఆదివాసిజం) ముఖ్యమని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యాలను ఉద్దేశించి విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ 1/70 చట్టం సడలిస్తే ఇన్వెస్టర్లు ముందుకు వస్తారని చేసిన వివాదస్పదమైన వ్యాఖ్యలపై రాజబాబు తీవ్రంగా స్పందించారు. భూబదాలయింపు నిషేధచట్టం చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని, ఆచట్టాన్ని సవరిస్తే షెడ్యూల్ ప్రాంతం పూర్తిగా నాశన మౌతుందన్నారు. చట్టం ఉన్నప్పుడే అమలుచేయకపోవడంతో ఉల్లంఘన జరుగుతోందని, చట్టమే సవరిస్తే మన్యం అధోగతేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆదివాసీలు అర్థం చేసుకోవాలని ఆటగాళ్లు మారుతారు గానీ ఆట తీరు మారదని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బాక్సైట్ మైనింగ్ తవ్వకాలు చేపట్టాలనుకొన్నారని, ఆ తర్వాత వైయస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా అదే పందా కొనసాగించారని, అయితే ఆదివాసీల పోరాటాలతో ఆపగలిగా మన్నారు. ఆదివాసీల మీద ప్రభుత్వాలు పోరాటాలు చేస్తున్నాయని, మధ్య భారతం లో జరుగుతున్న పోరాటమెందకో మేధావులు

ఆలోచించాలన్నారు. భవిష్యత్‌లో బాక్సైట్ మైనింగ్ తవ్వకాలు ఈ ప్రాంతంలో జరగవని గ్యారంటీ ఎవరిస్తారని, మిని మైనింగ్ పేరుతో నల్లరాయి, గ్రానైట్, లేటరైట్ వంటి మైనింగ్ తవ్వకాలను త్వరలో చేపడతారని, ఇప్పటికే మన్యంలోకి మైనింగ్ మాఫియా ప్రవేశించిందని, ఆదివాసీలను పార్టీల పేరుతో విడగొట్టి పబ్బం గడుపుకొంటారని ఆరోపించారు. అల్లూరి జిల్లాలో 5 పంచాయితీలు మినహా మిగిలిన ప్రాంతమంతా పూర్తిగా షెడ్యూల్ ప్రాంతం, కానీ ఈ జిల్లాకు ఆదివాసీ పోరాట యోధుడు పేరు పెట్టక పోవడంతో నష్టం జరుగుతుందని ప్రతి గిరిజనుడు అర్థం చేసుకోవాలన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కలిగిన ఆదివాసీ ప్రాంతాల్లో టూరిజం పెట్టి వ్యభిచారం చేస్తున్న వారికి ప్రభుత్వంలో ఉన్న కొందరు బ్రోకరిజం చేయడం పరిపాటిగా మారుతుందని, అల్లూరి జిల్లా సరియపల్లిలో భూబదాలయింపు నిషేధ చట్టానికి వ్యతిరేకంగా 100 కోట్లతో కన్వెన్షన్ సెంటర్, డెస్టినేషన్ వెడ్డింగ్ సెంటర్ నిర్మాణం చేసేందుకు చేసుకొన్న ఒప్పందం వెంటనే రద్దు చేయాలని, ప్రస్తుతం శాసనసభాపతిగా ఉన్న అయ్యన్నపాత్రుడుకి ఆదివాసీల స్థితిగతులు బాగా తెలిసి కూడా ఇటువంటి వ్యాఖ్యలు చేయడాన్ని కూటమి ప్రభుత్వంలో ఉన్న తెదేపా, జనసేన, బిజెపి ఆదివాసీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేసారు.

పొమ్మనకుండా పొగ పెట్టడం అంటే ఇదే...

- ఆదివాసుల మనోభావాలను, దెబ్బతీసే విధంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడం సరికాదు
- అల్లూరి జిల్లా గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి కూడా రాధ కృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : విశాఖలో జరిగిన పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో ఆదివాసుల రక్షణ కవచం గుండెకాయ లాంటి 1/70 చట్టానికి సడలింపులు ఇవ్వాలని స్పీకర్ అయన పాత్రుడు మాట్లాడం సరైనది కాదని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమైక్య అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదివాసులు మనోభావాలు దెబ్బతీసే విధంగా స్పీకర్ మాట్లాడడం ఆదివాసి పాలసీ పేరుతో కార్పొరేట్లకు ఆదివాసుల భూములను కట్టబెట్టే కుట్రలో భాగమేనన్నారు. హెూటల్స్, లాడ్జీలు కడితే అభివృద్ధిచెందదు .ఆదివాసుల పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తే, ఆదివాసి మారుమూల ప్రాంతంలో విద్యా, వైద్య, రోడ్డు సాగునీరు, తాగునీరు, ఆదివాసులకు అందిస్తే ఆదివాసి ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా, అనంతగిరి,అరుకు , డుమ్రిగుడా, పాడేరు వంజంగి, తాజంగి, కొత్తపెల్లి, టూరిజ ప్రాంతాల నుండి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తుంది. ఆ నిధులు పంచాయతీలకు 25 శాతం ఖర్చు పెట్టవలసి ఉన్నప్పటికీ, టూరిజం నుండి వస్తున్న ఆదాయం నిధులు ఎక్కడ ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. టూరిజం ఆదాయం సంబంధించి శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఆదివాసులకు భారత రాజ్యాంగం కల్పించిన చట్టాలు హక్కులను కాపాడవలసిన జిల్లా అధికారులే సడలింపుకు అప్రూవల్ పంపిస్తాం అనడం 1/70 చట్టానికి దిక్కరించడమేనని, ఆదివాసుల కోసం పనిచేసే అధికారులు, ఆదివాసీల అభివృద్ధికి మాట్లాడకుండా, ఐటీడీఏ ను ఇండియన్ టూరిజం డెవలప్మెంట్ ఏజెన్సీగా మార్చి వేస్తున్నారు. ఉన్న చట్టాలు అమలు చేయకుండా, వాటిని నిర్వీర్యం చేసే, పద్ధతిలో ఆ స్థాయి వ్యక్తి మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికే 1/70 చట్టం అధికారులు రాజకీయ నాయకుల తూట్లు పొడుస్తూ పొమ్మన్న కున్న పొగ పెట్టే పరిస్థితి, ఏకంగా గిరిజన జాతిని నేమ్మ నిమ్మదిగా నిర్వీర్యం చేసే కుట్రలో భాగమేనని వారు అన్నారు. ఆదివాసుల రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టం జోలికొస్తే ఆదివాసులుగా ఊరుకునే ప్రసక్తే లేదని, తక్షణమే స్పీకర్ మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలని వారొక ప్రకటనలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు తనీష్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల నాయకులు రాజారావు, ఎస్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కిశోర బాలికల్లో రక్తహీనత నివారణపై అవగాహన : డాక్టర్ జగన్మోహన్

విశాలాంధ్ర-బెలగాం : కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ, ఆరోగ్యం మెరుగుకై కృషి చేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్‌మోహన రావు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన వైద్య బృందంతో కలిసి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆరోగ్య-అవగాహన సదస్సు నిర్వహించారు.

త్వరలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్య రీత్యా ఇబ్బందులు ఎదుర్కొకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన అంశాలపై డాక్టర్ జగన్మోహన్ అవగాహన కల్పించారు. విద్యార్థులు రక్తహీనతకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, రక్తహీనత వలన అలసట, ఏకాగ్రత కోల్పోవడం తద్వారా చదువుపై ప్రభావం చూపుతుందన్నారు. శరీరానికి తగు పోషకాలు అందించే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని, ఆకుకూరలు అందుబాటులో ఉండే పండ్లు మనకు అవసరమైన శక్తిని అందించి ఉత్తేజంగా ఉంచి ఏకాగ్రతకు తోడ్పడతాయని, ఎప్పటికప్పుడు నీరు త్రాగాలనీ, నిమ్మరసం లాంటి అందుబాటులో ఉండే ద్రావణాలు తీసుకోవడం వల్ల విటమిన్-సి రోగనిరోధక శక్తికి దోహదపడి, శరీరంలో ఐరన్ శోషణకు తోడ్పడుతుందన్నారు. సాధ్యమైనంత వరకు నూనె, క్రొవ్వు శాతం ఉన్న ఆహారం, ఫాస్ట్ ఫుడ్స్‌కు దూరంగా ఉండాలనీ వీటిద్వారా శరీరం త్వరగా అలసటకు గురవుతుందన్నారు. బాలికలు ప్రతీ రోజూ ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు. రుతుక్రమం సమస్యలు ఉంటే వెంటనే వైద్య సిబ్బంది తెలియ జేయాలన్నారు. చేతుల పరిశుభ్రత తప్పనిసరి అని హ్యాండ్ వాష్ పద్ధతులు వివరించారు. విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే వైద్య సిబ్బంది సత్వరమే స్పందించి తగు చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవిచంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ జంజేటి రామారావు, అధ్యాపకులు శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యాలయ డెమో యోగీశ్వరరెడ్డి, ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, సూపర్వైజర్ పుష్ప, వైద్య సిబ్బంది నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాం : ఆర్టీవో

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మద్యం సేవించి, వాహనాలు నడిపినా, అతివేగంగా నడిపినా, నియమ నిబంధనలు పాటించకపోయినా, చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆర్టీవో, వెహికిల్ ఇన్స్పెక్టర్ చల్లారావు, సూచించారు. మంగళవారం, మండల కేంద్రంలోని రేఖపల్లి, క్రికెట్ ఆటస్థలంలో, ఆటో, మ్యాజిక్, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం, నిర్వహించారు. ప్రమాదంలో గాయపడిన చీమల వెంకటేశ్వర్లు(వెంకన్న) ఆర్టీవో 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. అతిగా మద్యం సేవిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు.సెల్ ఫోన్,నడుపుతూ డ్రైవింగ్ చేస్తే కేసులు ఉంటాయని చాలా కఠినంగా, చట్టాలు ఉన్నాయని చెప్పారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపి ప్రమాదానికి గురైతే కుటుంబం మొత్తానికి ఇబ్బందులు వస్తాయని, ప్రతీ ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. అవగాహన కోసం ఆటో, మ్యాజిక్, డ్రైవర్లుకు, పలుసూచనలు చేశారు.మీరు వాహనాలు నడిపే క్రమంలో మీకుఎవరైనా ప్రమాదం భారినపడి కనిపిస్తే సహాయం చేయాలని సూచించారు. గోల్డెన్ అవర్లో మీరు ప్రమాదంజరిగిన వ్యక్తిని, వైద్యశాలకు తీసుకువస్తే మీకు రివార్డు, ప్రభుత్వపరంగా ఉంటాయని, ప్రశంసపత్రం ఇస్తారని చెప్పారు.గోల్డెన్ అవర్లో వైద్యశాలకు, తీసుకురాగలిగితే ప్రాణాలు నిలబెట్టిన వారౌతారన్నారు. అనంతరం సబ్ ఇన్స్పెక్టర్, సత్యనారాయణ, ఏ.ఎస్సై,రాధాకృష్ణ, మాట్లాడుతూ మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, మ్యాజిక్ డ్రైవర్ల ప్రతీ ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సులు కలిగి, వాహనాలకు, ఇన్సూరెన్స్, వాహనాల డాక్యుమెంట్స్, ఉంటే మీకు మీకుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. మితిమీరిన స్పీడ్‌తో వాహనాలు నడిపే ముందు. ఒక్కసారి, ఇంట్లో వారిగురించి ఆలోచించండని,ఆయన అన్నారు. వరరామచంద్రపురం, మండలం రేఖపల్లి, నుండి కూనవరం, మండల జగ్గవరం జంక్షన్, వరకు భారీ ర్యాలీ,నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది వాహనాలు, భారీగా డ్రైవర్ల, వి.ఆర్.పురం, పోలీస్ సిబ్బంది ఆర్టీవో, కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసి చట్టాల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

రంపచోడవరం జిల్లా ఆదివాసీ గిరిజన సంఘు ప్రధాన కార్యదర్శి పులి సంతోష్‌కుమార్

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ఆదివాసి చట్టాల జోలికొస్తే చూస్తూ ఊరుకోం అని రంపచోడవరం జిల్లా ఆదివాసి గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పులి సంతోష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం



ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో టూరిజం అభివృద్ధికి 1/70 చట్టం అడ్డుగా ఉందని చట్టం సవరించాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ప్రకటించడం స్పీకర్ వ్యక్తి గతమా తెలుగుదేశంపార్టీ విదానమా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని,టూరిజం అభివృద్ధికి షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం చవరించాలని రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీ స్పీకర్ ప్రకటన తక్షణమే వెనక్కు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఆదివాసి సమాజమంతా అసెంబ్లీ స్పీకర్ గిరిజన వ్యతిరేక విధానాన్ని ఖండించాలని,1/70 చట్టం రక్షణకు సిద్ధం కావాలని ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ విధానం విజన్ 2020 పేరుతో 1/70 చట్టసవరణ నేడు విజన్ 2047 పేరుతో 1/70 చట్టం సవరణ కుట్రను ఆదివాసులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం వి ఆర్ పురం మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్,పులి బొజ్జి,కారం సుందరయ్య, పొడియం రాము,తోవడం రాజు, రామారావు తదిరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోండి

- సిమెంటు రహదారులతో కొమ్మంగి గ్రామంలో కొత్త సొబగులు.
- కొమ్మంగి పంచాయతీలో 24 లక్షలతో జరిగే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ, జడ్పిటిసిలు

విశాలాంధ్ర-చింతపల్లి : కొమ్మంగి పంచాయతీలో 24 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని కొమ్మంగి పంచాయతీ లో ఆ పంచాయతీ ఎంపిటిసి సభ్యురాలు జర్తా రూతుతో కలిసి పలు సిమెంటు రహదారుల నిర్మాణాలకు వారు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు

మాట్లాడుతూ ఈ పంచాయితీలో అభివృద్ధికి నోచుకోని టెంకలపాడు, కొమ్మంగి గ్రామాల్లో జిల్లా, మండల పరిషత్, ఉపాధి హామీ నిధులతో సిమెంటు రహదారుల నిర్మాణాం చేపట్టడం జరిగిందన్నారు. వీటి నిర్మాణానికి గాను సుమారు10 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పంచాయితీ మూలగరువు గ్రామంలో నాలుగు లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో అంగన్వాడీ కేంద్రం మరమ్మత్తులు, సుమారు పది లక్షల జిల్లా పరిషత్ నిధులతో చింతపల్లిలోని బాల సదనం భవన మరమ్మత్తులకు కేటాయించడం జరిగిందన్నారు. అదే విధంగా సుమారు 15 లక్షలతో చింతపల్లిలోని జిల్లా పరిషత్ అతిధి గృహం మరమ్మత్తులు చేయడానికి ప్రతిపాదనలు పంపామని, ప్రొసిడింగ్స్ వచ్చిన వెంటనే ఆ పనులు కూడా ప్రారింబిస్తామనీ ఈ సందర్భంగా వారు తెలిపారు. మరిన్ని నిధులు మంజూరు చేయించి మండల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ. కార్యక్రమంలో మండల కోప్సన్ సభ్యులు నాజర్ వల్లీ, స్థానిక వైస్ సర్పంచ్ లకే సత్యనారాయణ, వార్డు సభ్యులు చల్లంగి శ్రీను, మండల కన్వీనర్ పాంగి గణబాబు, మాజీ వైస్ ఎంపిపి బూసరి కృష్ణారావు, సీనియర్ నాయకులు జర్తా లింగన్నదొర, లోచలి గణపతి, రాము, సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-చింతపల్లి : బలపం పంచాయతీ పరిది లోని చెరువూరు ప్రధాన రహదారి నిర్మాణాన్ని రెండు లక్షల రూపాయల నిధులతో ఏఎం/ఎన్ఎస్ కంపెనీ ద్వారా సీసీ రహదారి నిర్మాణాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని పంచాయతీ సర్పంచ్ కె రమేష్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రహదారి కల్పనకు నోచుకోని చెరువూరు ప్రజల రహదారి సమస్యకు

కొంతైనా ఊరట కల్పించాలనే లక్ష్యంతో ఏఎం/ఎన్ఎస్ కంపెనీ ద్వారా నిర్మాణం చేపడుతుండడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు, బచ్చలి బాబురావు, పిసా కమిటీ ఉపాధ్యక్షుడు గబు లంగి వీరయ్య దొర, కార్యదర్శి బచ్చలి చిట్టిబాబు. కూటమి నాయకులు బచ్చలి నారాయణరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

విశాలాంధ్ర-సీతానగరం : రాష్ట్రీయ గోకుల్‌మిషన్ కార్యక్రమంలో భాగముగా జిల్లా పశుగణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో మండలంలోని సీతానగరం పశు వైద్యశాలలో ఉచిత గర్భ కోసం వ్యాధుల చికిత్స శిబిరమును మంగళవారం నాడు నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్. సిహెచ్. దీన కుమార్ (సహాయ సంచాలకులు, పశుసంవర్ధకశాఖ) ప్రారంభించారు.. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా పెదభోగిల గ్రామ సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ, ఉపసర్పంచ్ కంకణాల అరవింద్, మాజీ సర్పంచ్ బుడితి శ్రీనివాసరావు ,మాజీ ఎంపీటీసీ సబ్బాన శ్రీనివాసరావు, నీటిసంఘం అధ్యక్షుడు ఇజ్జాడ రాంబాబు, గ్రామ పాడి రైతులు హాజరయ్యారు. డాక్టర్ చక్రధర్ (పశువైద్యులు పెదబొండపల్లి), డాక్టర్ ఎస్ రామారావు (పశువైద్యులు నిడగల్లు) ఆధ్వర్యంలో 92 పశువులకు గర్భకోస వ్యాధి చికిత్సను అందించినట్లు తెలిపారు.50 లేగ దూడలకు నులిపురుగులు నివారణ మందులను అందించామన్నారు. ఈ పశు వైద్య శిబిరమునకు సీతానగరం పశువైద్య పారా సిబ్బంది, సచివాలయ పశువైద్య సహాయకులు, గోపాలమిత్రులు, పాడి రైతులు హాజరైనారు.

అధికారుల సమన్వయంతో అంబరాన్నంటిన శంబర సిరిమానోత్సవం

విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా తగు చర్యలు

విశాలాంధ్ర-పార్వతీపురం/మక్కువ/సాలూరు : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీపోలమాంబ జాతర సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ చలపతిరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ ఆదేశాలు సూచనలతో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యుత్తు ఆటంకం లేకుండా అధికారులు సిబ్బంది పనిచేసినట్లు తెలిపారు. శంబర లోను, మామిడి సబ్ స్టేషన్ వద్ద, మక్కువ సబ్ స్టేషన్ వద్ద, వివిధ లైన్లలోను ,కంట్రోల్ రూమ్ వద్ద, ట్రాన్స్ఫార్మర్ల వద్ద, స్టాండ్ బైగా సిబ్బందిని ఏర్పాటుచేసి అప్రమత్తం చేశామని తెలిపారు. జిల్లాలోని వివిధ సబ్ స్టేషన్ల పరిధిలో 60మంది సిబ్బందిని మూడు రోజులపాటు ఇక్కడ విధులు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసామన్నారు. సినిమాను తిరిగే మూడు గంటల పాటు మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేసి మిగిలిన సమయంలో సరఫరా చేసేలా తగు చర్యలు తీసుకున్నామన్నారు. అధికారుల ఆదేశాలు సూచనలతో సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కాగాన గోపాలరావునాయుడు, సాలూరు ఏడిఈ రంగారావు, మక్కువ ఏఈ జోగినాయుడు, ఎం అర్ టి ఫణి కుమార్, సాలూరు పార్వతీపురం తదితర సెక్షన్ల ఏడిలు, ఏఈలు, సిబ్బంది మొత్తం పాల్గొని సేవలు అందించినట్లు తెలిపారు.

శంబర పోలమాంబ జాతరలో మక్కువ మండలాధికారుల కృషి ఎనలేనిది

శ్రీ శంబర పోలమాంబ తల్లి జాతరలో ఒక్కో మండలంలోని అన్ని శాఖల అధికారులతో పాటు మండల పరిషత్, పోలీస్, రెవిన్యూ, గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బంది తదితరఅధికారుల కృషి ఎనలేనిదని చెప్పవచ్చు. జాతర ప్రారంభానికి వారం రోజుల ముందు నుండి జాతర ముగిసే పది వారాలపాటు ఈ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. తహాశీల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో స్వరూపరాని, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ , పంచాయతీ విస్తరణ అధికారి దేవ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ జేఈ జోగి నాయుడు తదితర శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, చెత్త సంపద కేంద్రాలలో పని చేసే గ్రీన్ అంబాసిడర్లు సేవలను అంతా కొనియాడుతున్నారు. జిల్లా అధికారుల ఆదేశాలు సూచనలతో వీరంతా సమన్వయంతో పనిచేసి జాతర సజావుగా ముగిసేలా తగు చర్యలు చేపట్టి భేష్ అనిపించుకున్నారు. ఇదిలా ఉండగా శంబర పోలమాంబ తల్లిజాతరలో అలయానికి ఎదురుగా ఏర్పాటు చేసిన రెవెన్యూ కంట్రోల్ రూమ్ వద్ద మక్కువ, పాచిపెంట, తహసిల్దార్లు ఇబ్రహీం, రవి, రమణలు, పలువురు డిప్యూటీ తహాసీల్దారు, పలువురు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పలువురు విఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది చేసిన కృషి అభినందనీయం. సబ్ కలెక్టర్ ఆదేశాలు సూచనలు ఎప్పటికప్పుడు పాటిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందు లేకుండా అన్ని రకాల చర్యలు చేపట్టడంలో వారు సఫలీకృతులయ్యారు.

గ్రామీణ నీటి సరాపర విభాగం ఆధ్వర్యంలో భక్తులకు నీటి సరఫరా

మన్యంజిల్లా గ్రామీణ నీటి సరాపర విభాగం ఈఈ ప్రభాకరరావు, జిల్లా పంచాయతీ అధికారి కొండలరావులుదగ్గరుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సరఫరాను చేపట్టారు. ఎక్కడికక్కడ ప్రత్యేక ట్యాంకులు ఏర్పాటుచేసి మంచినీటిని అందించారు. మరుగు దొడ్లు కూడా ఏర్పాటు చేశారు. చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు బళ్ళు ద్వారా తొలగించే ఏర్పాట్లు చేశారు. సినిమాను తిరిగే సమయంలో కూడా వాహనాలు బళ్ళు ఏర్పాటు చేసి గ్రీన్ అంబాసిడర్ ద్వారా, వివిధ పురపాలక సంఘాల నుండి విచ్చేసిన సిబ్బంది ద్వారా చెత్తను తరలించే చర్యలు చేపట్టారు. ఈ

కార్యక్రమాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ రెడ్డి, డిఎల్పిఓ నాగభూషణరావు, ఎంపీడీవో స్వరూప రాణి, జెఈ జోగినాయుడు, మక్కువ ఈవో కండి సురేష్, పంచాయతీ విస్తరణ అధికారి దేవకుమార్, ఇంజనీరింగ్ సహాయకులు సాయికుమార్ సంతోష్ కుమార్ నరేష్ బాలకృష్ణ తదితరులు పర్యవేక్షించారు.

అమ్మవారిని దర్శించుకున్న ఐటీడిఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

అమ్మవారిని ఐటిడిఎ పీఓ & సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ మంగళవారం సాయంత్రం దర్శించుకున్నారు. సిరిమా నోత్సవం పూర్తయిన తర్వాత ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. జాతర సజావుగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా అమ్మవారు సహకరించారని అయన తెలిపారు. ఈదపా జాతర సజావుగా జరిగేలా, సిరిమా నోత్సవం సకలానికి ప్రారంభ మయ్యాల, భక్తులు దర్శనానికి వెళ్లి రావడానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయడంలో సబ్‌కలెక్టర్ సూచనలు మార్గదర్శకాలు ఎంతో ఉపయోగ పడ్డాయి. అందరిని సమన్వయం చేసుకుంటూ అందరితో ఎప్పటికప్పుడు మాట్లాడి జాతర విజయవంతం కావడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను,సూచనలను తూచా తప్పకుండా పాటించి గత కొన్ని రోజులుగా శంబర జాతరపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్ల నిర్మాణంలో ఆయన ప్రత్యేక దృష్టి తీసుకున్నారు.

ఆర్డబ్ల్యూఎస్, ఫైర్, పంచాయతీరాజ్, వైద్య, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

శంబర పోలమాంబ జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవల ఆదేశాలు సూచనలతో ఆర్డబ్ల్యూఎస్ ఫైర్ పంచాయతీరాజ్, వైద్యఆరోగ్యశాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో ప్రధాన ఆలయం వద్ద కంట్రోల్ రూమ్ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకున్నారు. త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అక్కడికక్కడ స్త్రీలకు పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నారు. పెద్ద ఎత్తున బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించే చర్యలు చేపట్టారు. అధికారుల ఆదేశాలు సూచనలతో జాతర సజావుగా ముగిసేలా అందరు అధికారులు సమన్వయంతో పనిచేసి బేస్ అనిపించుకున్నారు కంట్రోల్ రూమ్ వద్ద ఆర్డబ్ల్యూఎస్ జిల్లా

అధికారి ప్రబాకరరావు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, డి ఎల్ పి ఓ నాగభూషణరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ కే శ్రీనుబాబు సాలురూ ఈఓపిఆర్డి బివిఎస్ ప్రసాద్, ఓచర్ల శ్రీనివాస్, ధర్మారావు, మల్లేశ్వరరావు, పుష్పారావు, గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ధన్యవాదాలు తెలిపిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

గిరిజన ప్రజల ఆరాధ దైవం, కోరిన కోర్కెలు తీర్చే శంబర పోలమాంబ అమ్మవారి సిరిమానోత్సవం కన్నుల పండుగగా జరిగిందని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ చేపట్టిన పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు, ముందస్తు భద్రత, జాగ్రత్త చర్యలు సత్ఫలితాలిచ్చాయని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి తెలిపారు.సిరిమాను వెంబడి జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ ఓ. దిలీప్ కిరణ్,పార్వతీపురం ఏ ఎస్పీ అంకిత సురాన,ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డిలు సిరిమాను కార్యక్రమం ముగిసినంత వరకు దగ్గరగా వుండి బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారన్నారు. సిరిమానోత్సవం ముగిసిన తరువాత భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రధాన కూడళ్ళలో బ్యారికేడ్లను ఒక క్రమ పద్ధతిలో తొలగించి, వారు అన్ని మార్గాలలో వెళ్ళేందుకు అనుమతించారు. పోలీసుశాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీసు సేవాదళ్ దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణిలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండాకు విశేషమైన సేవలందించి, ప్రజల మన్ననలు పొందింది. సిరిమానోత్సవం అనంతరం సిబ్బంది విధుల నుండి వెళ్ళిపోకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టి, తమకు కేటాయించిన స్థానంవద్దనేవుండి ట్రాఫిక్ రెగ్యులేషన్కు ప్రత్యేక చర్యలను పోలీసుశాఖ చేపట్టడం కూడా సత్ఫలితాలిచ్చింది.సిరిమానోత్సవం సజావుగా, ప్రశాంత వాతావరణంలో ముగియుటకు అన్ని వర్గాల ప్రజల తమ వంతు సహకారాన్ని పోలీసుశాఖకు అందించారని జిల్లా ఎస్పీఅన్నారు. విద్యుత్, అటవీ, ఆరోగ్య,పారిశుద్యం, పంచాయతి, ఫైర్, రెవెన్యూ, దేవాదాయ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసాయన్నారు. అదే విధంగా ప్రజలు, పాత్రికేయులు, ఇతర జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది తమవంతుసహకారాన్ని జిల్లా పోలీసుశాఖకు అందించారని, వారందరికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ధన్యవాదాలు తెలిపారు. ఎటువంటి దొంగతనాలు జరగకుండా భక్తులను పోలీసుకంట్రోల్ రూం నుండి సిసి కెమెరాలను పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారులను అప్రమత్తం చేయడం, మఫ్టీలో పోలీసులు(క్రైమ్ పార్టీ) పహారా కాయడం, అనుమానితులను చెక్ చేసి, వారు పాత నేరస్థులా? కాదా? అన్న విషయం నిర్ధారణ కావడంతో ఎటువంటి దొంగతనాలు జరగలేదన్నారు. అన్ని ముఖ్య కూడళ్ళలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను, డ్రోన్ నిఘా కెమెరాలు, తాత్కాలిక ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయడంతో సిసి ఫుటేజులను కమాండ్ కంట్రోల్ నుండే జిల్లా ఎస్పీతో పాటుగా అదనపు ఎస్పీ,ఏఎస్పీలు పర్యవేక్షించారు. సిసి కెమెరాల ఫుటేజులు పరిశీలించి, రద్దీని బట్టి, మార్గాలను మళ్ళించడం జరిగిందన్నారు. అదనపు ఎస్పీ ఓ.దిలీప్ కిరణ్,పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన మరియు డిఎస్పీలు బందోబస్తును పర్యవేక్షించి ఆయా ప్రాంతాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులను అప్రమత్తం చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడగలిగామని, పోలీసుశాఖకు సహకరించిన యావన్మంది ప్రజానీకానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. జిల్లాలో అతిపెద్ద పండుగ శంబరజాతర ప్రశాంతంగా ముగియడంతో పోలీసు ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

సాగో దుంప రైతులను దోపిడీకి గురి చేస్తున్న మిల్లు యజమానులు, దళారులు

గిట్టుబాటు ధర కల్పించాలి :దుంప రైతుల నిరసన

విశాలాంధ్ర-గంగవరం : సాగోదుంప ధరను ప్రకటించకుండా మిల్లు యజమానులు, దళారులు దోపిడీ చేస్తున్నారని గిరిజన రైతు, పంచాయతీ ఉప సర్పంచ్ పరదా వెంకటేశ్వర్లు అన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న సాగో దుంప కు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ గిరిజన రైతులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. గంగవరం ఉప సర్పంచ్ పరదా వెంకటేశ్వర్ల దొర ఆధ్వర్యంలో గిరిజన రైతులు దుంప తరలిస్తున్న వాహనాలను అడ్డగించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుంప రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, ఇప్పటికే రైతులు వాతావరణం అనుకూల పరిస్థితులు లేకపోవడంతో దిగుబడి తగ్గి నష్టాలు ఊబిలో కూరుకుపోయారని వాణిజ్య పంట కావడం కావడం వల్ల ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరా పంపను సాగు చేసేందుకు సుమారు 40 వేల రూపాయలు పెట్టుబడి

అవుతుందని గిట్టుబాటుతారు లేకపోవడంతో నష్టపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ఏళ్లుగా సాగోదుంప రైతులు ఇదే పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం, అధికారులు పట్టించుకోక పోవడంతో మిల్లు యాజమాన్యం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సరైన గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. యాజమాన్యం రైతులతో చర్చించకుండా దళారులు గిరిజన రైతులను మభ్యపెట్టి ధర వెల్లడి చేయకుండా తరలిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఒక పుట్టుకు (230 కేజీలు) 1600 రూపాయలు చెల్లించారని నేడు ధర చెప్పకుండా తరలించడం భావ్యం కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు కలగజేసుకుని గిరిజనులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా చూడాలి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కె.లావణ్య

విశాలాంధ్ర-నరసన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కె.లావణ్య అన్నారు. మంగళవారం మండలంలో గొట్టిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆమె ఆకస్మాత్తుగా సందర్శించారు. ఈ సంధర్భంగా ఆమె పాఠశాలకు చెందిన రికార్డులను పరిశీలించారు. అలాగే పాఠశాలకు 33మంది విధ్యార్థులు హాజరు కావటంపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాక పాఠశాల ఆవరణలో విధ్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను పరిశీలన చేశారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆనందరావుకు ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

ఆధార్ స్పెషల్ డ్రైవ్ సద్వినియోగం చేసుకోవాలి

ఈవో వీరభద్ర స్వామి

విశాలాంధ్ర-కవిటి : ఈనెల 29, 30 తేదీలలో కవిటి సచివాలయం-1లో నిర్వహించే ఆధార్ స్పెషల్ డ్రైవ్ సద్వినియోగం చేసుకోవాలని ఈవో వీరభద్రస్వామి ఒక ప్రకటనలో కోరారు. బుధవారం (నేడు) గురువారం రెండు రోజులపాటు కవిటి సచివాలయం-1 లో ఆధార్ అప్డేట్, చైల్డ్ ఆధార్, న్యూ ఆధార్ చేయబడుతుందని కావున పంచాయతీ పరిధిలో ప్రజలు ఈ అవకాశంను వినియోగించు కోవలసిందిగా కోరారు.

సి.పి.ఆర్‌పై అవగాహన

విశాలాంధ్ర-పలాస: మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాఖ ఆధ్వర్యంలో సీపీఆర్, ప్రథమ చికిత్సలపై అవగాహన కల్పించారు. సీపీఆర్ అంటే కార్డియోపల్మోనరీ రిససిటేషన్, గుండె ఆగిపోయినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని స్థితిలో ఉన్నప్పుడు, వ్యక్తికి సీపీఆర్ చేయడం ద్వారా ఎలా ప్రాణాన్ని కాపాడవచ్చో వివరించారు. అలాగే ప్రమాదాలు జరిగినప్పుడు, ఎముకలు విరిగినప్పుడు ట్రాయాంగిల్ బ్యాండెజ్ ద్వారా ఎలా కట్టుకట్టాలో తదితర ప్రథమచికిత్స విధానాలు కోసం రెడ్ క్రాస్ సభ్యులు సత్యన్నారాయణ, చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ నోడల్ అధికారి కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది.. ఈశ్వర రావు, సుధాకుమారి, పద్మలోచనం, జనార్ధన రావు, పద్మ, శివప్రసాద్, యామిని, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, మధుసూదన్, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి పాల్గొన్నారు.

అపరాల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : అపరాల సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి, కె.సునీత అన్నారు. మంగళవారం మండలంలోని కామేశ్వరీపేట, లుకులాం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అపరాల పంటలైన మినుములు, పెసలు పంటలకు తెగుళ్ళు ఆశించినపుడు రైతు సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయ అధికారిని అడిగి పురుగుమందులు పిచికారి చేయాలన్నారు. అలాగే అధిక శాతంలో మొక్కజొన్న పంట పండిస్తున్న రైతులు కత్తెర పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రైతుల పొలాల్లో పండిస్తున్న మినుము, పెసలు పంటను సునీత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరీపేట, లుకులాం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఫోటో నెం-6(ఎన్‌ఎస్పీటి) మినుము పంట పరిశీలిస్తున్న ఏఓ, సునీత

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి : ఎ.వి.సురేష్

విశాలాంధ్ర-హిరమండలం : వైఎస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ నూతన ప్రధాన కార్యదర్శి గా నియమితులైన అందవరం వెంకట్ సురేష్ తెలియజేశారు. మంగళవారం పాతపట్నం లోని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి నివాసంలో రెడ్డి శాంతి ని మర్యాద పూర్వకం గా కలిసి ఆమెకు పుష్ప గుచ్చం అందజేసి, శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నా పై ఎంతో నమ్మకం తో జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పట్ల విధేయ తో ఉండి పార్టీ కి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణుల కు, మాజీ మంత్రులకు, మాజీ ఎమ్మెల్యే లకు ఏ వి సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మీసాల రామకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రతినిధి వంగ పల్ల చిన్నారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఎమ్మెల్యే అందజేత

విశాలాంధ్ర-పోలాకి: మండలంలో కత్తిరివానిపేట గ్రామానికి చెందిన పొట్లూరు గోవిందరావుకు మంగళవారం తెలుగుదేశం క్యాంపు కార్యాలయంలో వైద్యం నిమిత్తం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.40,500 చెక్కును ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి మానవత దృక్పథంతో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నువ్వు పంటపై సస్యరక్షణ చర్యలు : ఏవో సురేష్

విశాలాంధ్ర-జలుమూరు: ప్రస్తుతం రైతుల పండిస్తున్న నువ్వు పంటపై సస్యరక్షణ చర్యలు తీసుకోవలసిన జాగ్రత్తలపై నలుమూరు మండల వ్యవసాయ అధికారి కే సురేష్ రైతులకు పలు సూచనలు అందజేశారు. మంగళవారం మండలం సుబ్రహ్మణ్యం గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కలుపు నివారణ చీడపీడ నివారణ పలు అవసరములపై రైతులకు వివరించారు. ఆయనతో పాటు పలువు రైతులు స్థానిక నేతలు పాల్గొన్నారు.